ప్రజాశక్తి

శుక్రవారం 25 ఏప్రిల్ 2025 8 పేజీలు



గుంటూరు



పల్నాడు

ఉగ్రదాడిపై ఉవ్వెత్తు నిరసన

సిపిఎం, సిపిఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ప్రదర్శనలు - దేశం ఐక్యంగా నిలవాలని పిలుపు

ప్రజాశక్తి - గుంటూరు, పల్నాడు జిల్లాల విలేకర్లు

కాశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదుల దాడికి నిరసనగా గుంటూరు, పల్నాడు జిల్లాల్లో సిపిఎం, సిపిఐ, ప్రజా సంఘాలు, మైనార్టీ సంస్థల ఆధ్వర్యంలో గురువారం ప్రదర్శనలు చేపట్టారు. ఇందులో భాగంగా మంగళగిరి పట్టణంలోని పాత బస్టాండ్ వద్దగల మసీదు నుండి గౌతమ బుద్ధ రోడ్డు మీదగా అంబేద్కర్ సెంటర్ వరకు కొవ్వొత్తుల నిరసన ర్యాలీ చేశారు. ఉగ్రదాడిలో మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. దేశ చరిత్రలోనే ఈ దాడి ఒక చీకటి రోజుగా నిలిచిపోతుందన్నారు. దేశంలో మత సామరస్యాన్ని దెబ్బ కొట్టాలని చర్యలు దేశ ప్రజలు ఐక్యంగా తిప్పికొట్టాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి వివి జవహర్లాల్, నాయకులు ఎస్‌ఎస్ చెంగయ్య, జెవి.రాఘవులు, పి.బాలకృష్ణ, ఎం.బాలాజి, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, నాయకులు చిన్ని సత్యనారాయణ, పలు సంఘాల నాయకులు కె.రామారావు, ఎమ్‌డి యూసుఫ్, పి.తిమోతి పాల్గొన్నారు. మంగళగిరి మండలం నిడమర్రులో సిపిఎం ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ నుండి బాబూజగ్జీవన్‌రామ్ సెంటర్ వరకు కొవ్వొత్తుల ప్రదర్శ చేశారు. సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై.నేతాజీ మాట్లాడుతూ ఆనందంగా గడుపుతున్న పర్యాటకులపై విచక్షణ రహితంగా కాల్పులు జరిపి 28 మందిని పొట్టను పెట్టుకున్నారని మండిపడ్డారు. ఈ ప్రాంతంలో సరైన భద్రత కల్పించకపోవడం సహ దాడికి సంబంధించిన పలు కోణాల్లో తక్షణమే సమగ్ర దర్యాప్తు చేపట్టాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు. కార్యక్రమంలో సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.రవి, నాయకులు ఎం.భాగ్యరాజు, జి.నాగేశ్వరరావు, ఎం.రాజముని, ఎం.కోటేశ్వరరావు, కె.స్టాలిన్, ఎం.సిరిబాబు, సురేష్ పాల్గొన్నారు. చిలకలూరిపేట పట్టణంలోని కళామందిర్ సెంటర్‌లో సిపిఎం, సిపిఐ,

▶ 2లో



చిలకలూరిపేట పట్టణం, మంగళగిరి మండలం నిడమర్రులో నిరసన ప్రదర్శనలు



రూ.కోట్లకు బిస్కెట్!

- బంగారం ఆశచూపి వసూళ్లు..
- తీరా మిర్చి వ్యాపారంలో నష్టమంటూ 60 మందికి ఐపి నోటీసులు
- పిడుగురాళ్లలో కలకలం రేపుతున్న పెరుమాళ్ల రాజేష్ పరారీ

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

తక్కువ ధరకే బంగారపు బిస్కెట్ వస్తుందని ఆశచూపి రూ.కోట్లు దండుకుని పరారయ్యాడో ప్రభుద్ధుడు. పట్టణంలో ఇటీవల పెరుమాళ్ల రాజేష్ అనే మిర్చి వ్యాపారి తనకు దుబాయ్‌లో బంగారం వ్యాపారం ఉందని, అక్కడ నుండి తనకు తక్కువ ధరకే బంగారు వస్తుందని, కావాలంటే మీరు కూడా పెట్టుబడి పెట్టవచ్చునని నమ్మబలికాడు. బంగారు బిస్కెట్ ధర ఇక్కడ రూ.8 లక్షలుంటే తనకు రూ.7.5 లక్షలకు వస్తుందంటూ తనకు సన్నిహతంగా ఉండే కొందరితో పెట్టుబడి పెట్టించాడు. వారికి కొంత లాభాలు చూపించడంతోపాటు పట్టణంలోని కొన్ని దేవాలయాల్లో విరివిగా విరాళాలు ప్రకటించడం, రాజకీయ పార్టీలకు డబ్బులు ఇవ్వడం, క్రీడలకు బహమతులు అందివ్వడం వంటివి చేశాడు. దీంతో అతని మాటలను నమ్మిన కొందరు రూ.కోట్లలో డబ్బులు పెట్టుబడిగా ముట్టజెప్పారు. అందరి దగ్గరా డబ్బులు తీసుకున్న రాజేష్ కొద్ది రోజుల క్రితం పరారయ్యాడు. కొద్ది రోజుల తర్వాత... తాను ఎక్కడికీ వెళ్లలేదని, అందుబాటులోనే ఉన్నానని, డబ్బులు హవాలలో ఆగిపోయాయని, త్వరలోనే మీ డబ్బులు మీకు ఇస్తానని వాట్సప్ ద్వారా వాయిస్ మెసెజ్ పంపాడు. అయితే బాధితులు మాత్రం

▶ 2లో

Venkateswara Rice & cotton trading proprietor	Bank transaction and hand cash	2,40,00,000 + 1,00,00,000/-
V. Srinivasa Rao	Bank transaction	7,00,000/-
Gottimukkala Malleswari	Bank transaction	14,80,000/-
Vallambhotla sambaiah	Hand cash	2,50,00,000/-
Vallambhotla Prameela	Bank transaction	40,30,000/-
Veerabadruni Ramireddy	Bank transaction	36,18,422
Veerabadruni Narendra Reddy	Bank transaction	5,00,000/-
Sriram pardha saradhi	Bank transaction	8,00,000/-
Konakandla kiran	Hand cash	23,00,000/-
Mittapalli Guru prasad	Pronote	50,00,000/-
Mittapalli Sagarika	Pronote	23,00,000/-
Grandhi Ramakota kumara	Pronote	10,00,000/-
Grandhi suresh	Pronote	8,00,000/-
Bandi sambasiva rao	Pronote	11,00,000/-
Karnati Ganga laxmi narasimha rao	Pronote	37,00,000/-
Mellacheruvu Ranga Rao	Pronote	12,00,000/-
Kotta vijayavani	Pronote	36,00,000/-
Jogiparthi anjaneyulu	Pronote	10,00,000/-
Kotta saida rao	Hand cash	1,20,00,000/-
Gunda sateesh	Pronote and hand cash	60,00,000 + 3,00,00,000/
Gunda Narayana	Hand cash	50,00,000/-
Vndanapu Ravisankar kumar	Pronote and hand cash	12,00,000 +10,00,000
Vandanapu Laxman kumar	Hand cash	20,00,000/-
Julakanti suresh kumar	Hand cash	30,00,000/-
Konagandla sadasiva Rao	Pronote and hand cash	15,00,000/- + 20, 00,000/-
Konagandla Gyaneswara rao	Hand cash	30,00,000/-
Kanakavarlapudi Ramakrishna	Hand cash	40,00,000/-
Yakkala Nagasai	Hand cash	95,00,000/-
Yeluri Kalyan	Pronote	50,00,000/-
Kotta Haribabu	Hand cash	35,00,000/-
Gudavarthi Nageswara Rao	Pronote	40,00,000/-
Guntur Satyavathi	Pronote	20,00,000/-
Vutukuri Satyanarayana	Pronote	35,00,000/-
Yeluri Sudheer kumar	Pronote	10,00,000/-
Yakkala koteswara Rao	Pronote	5,00,000/-
Chandrupati Srinivasa Rao	Pronote	60,00,000/-
Chandrupati Shekhar	Pronote	38,00,000/-
Chandrupati Dhanush	Pronote	42,00,000/-
Kolisetty Vinodh	Pronote and hand cash	48,00,000+67,00,000/-

రాజేష్ జారీ చేసిన ఐపి నోటీసుల్లో కొంతభాగం

రసకందాయంలో మేయర్ ఎన్నిక

- బరిలో నిలవాలని వైసిపి నిర్ణయం
- కోవెలమూడి రవీంద్రకు గట్టిపోటీ ఇచ్చేందుకు వ్యూహం

ప్రజాశక్తి గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు నగర పాలక సంస్థ నూతన మేయర్ ఎన్నిక రసకందాయంలో పడింది. మేయర్ పదవికి పోటీ చేయాలని వైసిపి గురువారం నిర్ణయం తీసుకుంది. దీంతో మేయర్ పదవిని సునాయసనంగా దక్కుతుందని, ఏకగ్రీవంగా ఎన్నిక జరుగుతుందని భావించిన టిడిపి నాయకులకు గట్టి పోటీ పొంచి ఉందనే సంకేతాలు వస్తున్నాయి. దీంతో వారు కూడా అప్రమత్తమయ్యారు. ఈ నెల 28న ఉదయం 11 గంటలకు మేయర్ ఎన్నిక నిర్వహించాలని ఇప్పటికే అధికారులు కార్పొరేటర్లు, ఎక్స్ అఫిషియో సభ్యులకు నోటీసులు జారీ చేశారు. ఈ

▶ 2లో

ఎన్నికకు గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.భార్గవ్ తేజను ఎన్నికల అధికారిగా వ్యవహరించనున్నారు.

గత నెల 15న కావటి మనోహర్ నాయుడు తన మేయర్ పదవికి రాజీనామా చేశారు. ప్రస్తు పరిస్థితుల్లో



సమావేశమైన వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు

మేయర్ పదవికి పోటీ చేస్తాం : అంబటి రాంబాబు

మేయర్ ఎన్నిక నేపథ్యంలో వైసిపి జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ కార్పొరేటర్లు, ఇతర నాయకులతో గురువారం అంతర్గత సమావేశం నిర్వహించారు. ఆ పార్టీ అధ్యక్షులు అంబటి రాంబాబు, గుంటూరు పార్లమెంటరీ పరిశీలకులు మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, చంద్రగిరి ఏసురత్నం, డిప్యూటీ మేయర్ వనమా బాల వజ్రబాబు, కార్పొరేటర్లు పాల్గొన్నారు. మేయర్ ఎన్నికల్లో అభ్యర్థిని పోటీ పెట్టాలని సమావేశంలో ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు అంబటి రాంబాబు తెలిపారు. మేయర్ అభ్యర్థిని పార్టీ రీజినల్ కో-ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకష్ణారెడ్డితో సంప్రదించిన తర్వాత పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు త్వరలో ప్రకటిస్తామని చెప్పారు.

సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు - 2 లో

దూర విద్యలో అధమ స్థానం

- పదో తరగతిలో 5 శాతమే ఉత్తీర్ణత
- ఇంటర్ ఫలితాల్లోనూ తగ్గుదల

ప్రజాశక్తి-గుంటూరు

దూరవిద్య పదో తరగతి ఫలితాలలో గుంటూరు జిల్లా గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి అథమ స్థాయికి పడిపోయింది. జిల్లాలో కేవలం 5 శాతమే ఉత్తీర్ణత నమోదై రాష్ట్రంలో 22వ స్థానానికి పరిమితమైంది. దూర విద్య ఇంటర్‌లోనూ గతేడాది కంటే ఉత్తీర్ణత తగ్గింది. సకాలంలో స్టడీ మెటీరియల్ అందించకపోవటం, సరైన పర్యవేక్షణ లేకపోవటం వల్లనే ఈ సమస్య తలెత్తినట్లు తెలుస్తోంది. రెండ్రోజుల క్రితం విడుదలైన దూరవిద్య పదో తరగతి, ఇంటర్ ఫలితాలు చూసి అభ్యర్థులు గగ్గోలు పెడుతున్నారు. ఫీజులు మాత్రం నిక్కచ్చిగా వసూలు చేసి, తగిన సేవలు అందించట్లేదనే విమర్శలు వస్తున్నాయి.

దూరవిద్య పదవ తరగతిలో గుంటూరు జిల్లా నుండి ఈఏడాది 939 మంది హాజరు కాగా, కేవలం 55 మంది మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. మిగిలిన 884 మంది ఫెయిల్ అయ్యారు. గతేడాది 60.65 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ప్రతి ఏటా ఆగస్టులో తరగతులు ప్రారంభం అవుతాయి. అప్పుడే స్టడీ మెటీరియల్ కూడా అందించాల్సి ఉంది. కానీ ఈ సంవత్సరం డిసెంబర్, జనవరి దాకా అందించారు. గతంలో ఎపి ఓపెన్ స్కూల్ సొసైటీ రాష్ట్ర కార్యాలయం నుండి జిల్లా కార్యాలయాలకు స్టడీ మెటీరియల్ పంపిస్తే వాటిని స్టడీ సెంటర్లకు పంపి, అభ్యర్థులకు అందించే వారు. కానీ గత రెండేళ్ల నుండి రాష్ట్ర కార్యాలయం నుండి అభ్యర్థులకు నేరుగా ఇంటికి పోస్ట్ ద్వారా పంపిస్తున్నారు. ఈ సంవత్సరం ఐదారు నెలల ఆలస్యంగా స్టడీ మెటీరియల్ అందించారు. సొసైటీ రాష్ట్ర కార్యాలయం గుంటూరులోనే ఉన్నా ఇక్కడి అభ్యర్థులకు స్టడీ మెటీరియల్ అందక అత్యధిక మంది ఉత్తీర్ణులు కాలేకపోయారనే విమర్శలు వస్తున్నాయి.

ఇంటర్‌లోనూ ఉత్తీర్ణత తగ్గింది. గత సంవత్సరం 68.78 శాతం ఉత్తీర్ణత సాధించగా, ఈసారి 55.87 శాతం ఉత్తీర్ణత వచ్చింది. దాదాపు 13 శాతం ఉత్తీర్ణత తగ్గింది. జిల్లాలో 2180 మంది ఇంటర్ అభ్యర్థులు పరీక్షలు రాయగా, 1218 మందే ఉత్తీర్ణత సాధించారు. స్టడీ సెంటర్లలో ప్రతి ఆదివారం, శనివారం నిర్వహించాల్సిన తరగతులు కూడా సక్రమంగా నిర్వహించట్లేదని, వాటిని పర్యవేక్షించాల్సిన సంబంధిత అధికారులు కూడా పట్టించుకోవట్లేదనే విమర్శలు వస్తున్నాయి. రకరకాల సమస్యలతో మధ్యలో చదువు మానేసిన వారు చదువుపై ఉన్న ఆసక్తితో దూరవిద్య ద్వారా చదువుకుంటున్న అభ్యర్థులకు ఓపెన్ స్కూల్ సొసైటీ చుక్కలు చూపిస్తోంది. దరఖాస్తు చేసిన వారిలో సగం మందికిపైగా ఫెయిల్ అవుతున్నారు. దీంతో వారు మళ్లీ ఫీజు చెల్లించి పరీక్షలు రాయాల్సి వస్తోంది. ప్రభుత్వం పట్టించుకొని ఉత్తీర్ణత శాతం పెంచే చర్యలు తీసుకోవాలని అభ్యర్థులు కోరుతున్నారు.

రసకందాయంలో మేయర్ ఎన్నిక

(మొదటి పేజీ తరువాయి)

బలం తక్కువగా ఉన్నా పోటీలో నిలబడాలని వైసిపి నిర్ణయం తీసుకోవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. మేయర్‌గా టిడిపి నుంచి 37వ డివిజన్ కార్పొరేటర్ కోవెలమూడి రవీంద్ర పేరును టిడిపి దాదాపుగా ఖరారు చేసింది. గుంటూరు నగరపాలక సంస్థ కౌన్సిల్‌లో మొత్తం 56 మంది కార్పొరేటర్లు ఉండగా తమకు 26 మంది కార్పొరేటర్లు ఉన్నారని వైసిపి నాయకులు తెలిపారు. టిడిపి కూటమికి 30 మంది ఉన్నారని చెబుతున్నారు. ఫిబ్రవరి 3న జరిగిన స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో నలుగురు క్రాస్ ఓటింగ్‌కు పాల్పడినా తమ పార్టీలోనే వారు కొనసాగుతున్నారని వైసిపి నాయకులు తెలిపారు. అంతేగాక టిడిపికి ఎమ్మెల్యేలు ముగ్గురు, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ఎక్స్‌అఫిషియో సభ్యులుగా ఉన్నారు. వీరితో కలిపి టిడిపి బలం 35 సభ్యులకు చేరింది. అయితే వైసిపికి కూడా ప్రస్తుతం ఇద్దరు ఎమ్మెల్సీలు కార్పొరేషన్‌లో ఎక్స్ అఫిషియో సభ్యులుగా ఉన్నారు. వీరితో కలిపి వైసిపి బలం 28, టిడిపి బలం 35 ఉండగా జిల్లాలోని మిగతా ఎమ్మెల్సీలనూ తాము ఎక్స్‌అఫిషియో సభ్యులుగా చేర్చగలిగితే తమ బలం పెరుగుతుందని వైసిపి నాయకులు నిర్వహించిన అంతర్గత సమావేశంలో చర్చకు వచ్చింది. ఇదిలా ఉండగా టిడిపిలో కోవెలమూడి వ్యతిరేకులు తమకు మద్దతిస్తారని వైసిపి నాయకులు విశ్వాసంతో ఉన్నారు.

రూ.కోట్లకు బిస్కెట్!

(మొదటి పేజీ తరువాయి)

పోలీసులకు ఫిర్యాదు చేసి తమకు న్యాయం చేయాలని కోరారు. పెరుమాళ్ల రాజేష్‌ను పోలీసులు త్వరలోనే పట్టుకుంటారని భావించగా ఈనెల 12న పెరుమాళ్ల రాజేష్ 66 మందికి రూ.26.66 కోట్లకు సంబంధించి ఐపి నోటీసులు పంపిచాడు. పెరుమాళ్ల రాజేష్‌కు డబ్బు ఇచ్చినట్లు ఆధారాలేమీ లేకుండానే చాలామంది పెట్టుబడులు పెట్టారు. వీరంతా ఇప్పుడు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. మరోవైపు దుబాయ్ నుండి బంగారు బిస్కెట్లు తీసుకురావడం బూటకమని, విజయవాడ నుండే కొనుగోలు చేసి ఇక్కడ కొంతమందికి ఆశ చూపి రూ.కోట్లు కొల్లుకొట్టాడని స్థానికులు కొందరు చెబుతున్నారు. ఈ మోసంలో రాజేష్‌కు ఒక ఫైనాన్స్ సంస్థ నిర్వాహకుడూ సహకరించినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. పెరుమాళ్ల రాజేష్ కనిపించకుండా వెళ్లే ముందు ఫిబ్రవరి 28న స్థానిక డిబిఎస్ బ్యాంకులో ఫైనాన్స్ వ్యాపారికి రెండు గోతాల వెండి ఆభరణాలు ఇచ్చాడని, ఆ విషయం పోలీసులకు తెలిసి బ్యాంకుకు వెళ్లి విచారణ చేయగా రెండు సంచులను ఫైనాన్స్ వ్యాపారికి రాజేష్ ఇచ్చినట్లుగా సిసి కెమెరాల్లో పోలీసులు గుర్తించారు. పోలీసులు సదరు ఫైనాన్స్ వ్యాపారిని పిలిచి విచారణ చేయగా.. రాజేష్ తనకు ఆభరణాలు ఇచ్చిన మాట నిజమేనని, తనకు డబ్బు ఇవ్వాల్సి ఉండి ఆ బ్యాంకులో ఆభరణాలు ఇచ్చి వెళ్లాడని చెప్పాడు. కాని పోలీసుల విచారణకు ముందు సదరు ఫైనాన్స్ వ్యాపారి తనకేమీ తెలియనట్లుగా రాజేష్ వెళ్లినప్పుటి నుండి భాదితులతో 'నేను మీకు అండగా ఉంటా' అంటూ అందిరితో మీటింగ్‌లు ఏర్పాటు చేసి రాజేష్‌తో మాట్లడిస్తానని చెప్పడం, భాదితులను తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయించడం వంటివి చేశాడు. రాజేష్‌కు చెందిన స్థలాలు, కారు, ఆఫీస్ అన్నీ ఫైనాన్స్ వ్యాపారి ఆధీనంలో ఉన్నాయని, భాదితులకు డబ్బులు ఇప్పిస్తానని చెప్పాడు. ఇందుకుగాను రూ.కోటికి రూ.లక్ష చొప్పున వసూలు చేసినట్లు కూడా స్థానికులు ఆరోపిస్తున్నారు. ఫైనాన్స్ వ్యాపారిని పోలీసులు తొలిదశలోనే విచారణ చేస్తే రాజేష్ గురించి సమాచారం తెలిసేదని, అయితే ఆ వ్యాపారికి రాజకీయ అండదండలు ఉండటంతో పోలీసులు చూసి చూడనట్లు వదిలేశారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా బంగారు బిస్కెట్ల్ పేరుతో మోసం చేసిన రాజేష్ చివరికి మిర్చి వ్యాపారంలో నష్టం వచ్చిందంటూ భాధితులకు ఐపి నోటీసులు ఇవ్వడం గమనార్హం.

పిడుగురాళ్లలో ఐటి దాడుల భయం

మరోవైపు పిడుగురాళ్లలో పలువురికి ఐటి దాడుల భయం పట్టుకుంది. పెరుమాళ్ల రాజేష్ నుండి ఐపి నోటీసులు వచ్చినప్పటి నుండి పిడుగురాళ్లలో రూ.కోట్లు ఎలా ఇచ్చారు? వారికి అంత డబ్బు ఎలా వచ్చింది? అనే అనుమానాలు వాస్తున్నాయి. వీరందరిపైనా ఐటి అధికారులు దృష్టి పడితే తనిఖీలు చేస్తారేమోనని కంగారుగా బెంబేలెత్తిపోతున్నారు.

సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు


నరసరావుపేటలో ధర్నా

ప్రజాశక్తి-గుంటూరు, పల్నాడు జిల్లా

భవన నిర్మాణ కార్మికులు రూపాయి రూపాయి కూడగట్టి భవన నిర్మాణ సంక్షేమ బోర్డుకు జమ చేసిన రూ.4 వేల కోట్లను గత ప్రభుత్వం ప్రభుత్వం ఇతర పథకాలకు మళ్లించి ద్రోహం చేసిందని, ఆ నిధులను సంక్షేమ బోర్డుకు ప్రస్తుత ప్రభుత్వం తిరిగివ్వాలని భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) డిమాండ్ చేసింది. భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని కోరుతూ గుంటూరు, పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో గురువారం ఆందోళన చేశారు. ఇందులో భాగంగా నరసరావుపేటలోని గాంధీ పార్క్ వద్ద ధర్నా చౌక్‌లో ధర్నా చేయగా గుంటూరు అరండల్‌పేటలోని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సంఘం గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దండా లక్ష్మీనారాయణ, పల్నాడు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అవ్వారు ప్రసాదరావు, షేక్.సిలార్ మసూద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్నా భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలు చేయలేదన్నారు. భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించకపోవడం వల్ల మరణించిన, ప్రమాదాలు జరిగిన కార్మికులను ఆదుకునే అవకాశం లేకుండా పోతుందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరిస్తామని, టిడిపి యువగళం పాదయాత్రలో లోకేష్ ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారని, ఇప్పుడు ఒక్క హామీ కూడా అమలు పరచకపోవడం అన్యాయమని అన్నారు. తక్షణమే 1214 మెమోను రద్దుచేసి భవన నిర్మాణ సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ నుండి ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టాల్సిన అవసరం లేకుండానే సంక్షేమ బోర్డులో ఉన్న రూ.4298 కోట్ల నిధి నుంచే కార్మికుల సంక్షేమానికి పథకాలు అందించే అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవట్లేదన్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న 6000 క్లెయిమ్‌లను తక్షణమే పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే భవన నిర్మాణ కార్మికులు ప్రత్యక్ష ఆందోళనకు దిగాల్సి వస్తుందని హెచ్చరించారు. లేబర్ కోడ్‌లను రద్దుచేయాలని, అర్హులైన భవన నిర్మాణ కార్మికులకు గృహ నిర్మాణం కోసం సంక్షేమ బోర్డు ద్వారా రాయితీ రుణాలు మంజూరు, పిల్లలకు స్కాలర్‌షిప్‌లు, కూలీల అడ్డాలో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. నరసరావుపేట కార్యక్రమంలో బి.బాలకోటయ్య, ఆర్.ఆంజనేయులు, జి.మస్తానరావు, కె.సురేష్, యేసు, దేవదాసు, కె.ఆంజనేయులు, షేక్ సైదులు, పి.రామిరెడ్డి, షేక్ మస్తాన్‌వలి, గుంటూరులో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు బాబురావు, కోటేశ్వరరావు సుబ్బరాయుడు పాల్గొన్నారు.


గుంటూరులో వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఉగ్రదాడిపై ఉవ్వేత్తు నిరసన


మంగళగిరిలో


తాడేపల్లి పట్టణం కొత్తూరులో

(మొదటి పేజీ తరువాయి)

ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో శాంతి ప్రదర్శన చేశారు. మానవహారంగా ఏర్పడ్డారు. కార్యక్రమానికి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టి.బాబురావు, సిపిఎం పట్టణ కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు మాట్లాడారు. వివిధ పార్టీలటు, సంఘాల నాయకులు షేక్ సుభాని, ఎం.రాధాకృష్ణ, సమద్ ఖాన్, అజారుద్దీన్, మల్లిబాబు, మౌలాలి, అల్లాబక్షు, జబ్బార్, జరినా సుల్తానా, ఎం.రత్నకుమారి, నిర్మల, ఎం.భానుప్రసాద్, షేక్ గౌస్ పాల్గొన్నారు. ముప్పాళ్ల మండలం నార్నెపాడులో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. సిపిఎం మండల కార్యదర్శి జి.బాలకృష్ణ మాట్లాడారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా ప్రజలు వ్యతిరేకించాలన్నారు. డి.అప్పారావు, టి.మస్తాన్‌రావు, కె.ప్రభాకర్, ఎం.నాగేశ్వరావు, ఎన్.నాగేశ్వరరావు, పి.పెంచలయ్య, వి.రాము పాల్గొన్నారు. తాడేపల్లి పట్టణం కొత్తూరులో ఐద్వా ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన చేశారు. ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్ కుమారి మాట్లాడారు. ఉగ్రవాదానికి కుల, మతాలతో పనిలేదన్నారు. అయితే బిజెపి సోషల్ మీడియాలో ఈ ఘటనను హిందూ ముస్లిమ్ మధ్య తగాదా పెట్టటానికి చూడటం సిగ్గుచేటన్నారు. ఉగ్రదాడుల్లో మృతి చెందిన ప్రతి కుటుంబానికీ రూ.50 లక్షల ఆర్థిక సాయం ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డి.విజయలక్ష్మి, బి.దశరథరామిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌కె.బాజీ, కె.జానకమ్మ, రేఖకుమారి, కె.విజయలక్ష్మి, ఎస్.కె కాసులు పాల్గొన్నారు. గుంటూరు అరండల్‌పేట 4వ లైనులోని ఎల్‌ఐసి కార్యాలయం వద్ద ఎల్‌ఐసి ఉద్యోగులు, అధికారులు నిరసన తెలిపారు. ఎల్‌ఐసి ఉద్యోగుల యూనియన్ కార్యదర్శి జె.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ కాశ్మీర్‌లో ప్రశాంతత నెలకొందని ప్రజలు భావిస్తున్న సమయంలో అనేక మంది అమాయక పౌరులను అత్యంత కిరాతకంగా కాల్చి చంపడం దారుణమన్నారు. భద్రతా సౌకర్యాలను మరింత మెరుగుపరచడం ద్వారా రక్షణ వ్యవస్థను పటిష్టం చేయాలన్నారు. పౌరుల మృతికి సంతాపం తెలుపుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో క్లాస్1 అధికారులు ఆర్.వి.సుబ్బారావు, జి.కిషోర్‌కుమార్, టి.శ్రీనివాసరావు, ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ మచిలీపట్నం డివిజన్ సంయుక్త కార్యదర్శి వి.వి.కె.సురేష్, ఆర్.విజయరాఘువ, డి.ఉమామహేశ్వరరావు, పి.శ్రీదేవి, డి.సుమ, ఎ.రత్నాకర్ పాల్గొన్నారు.



గుంటూరులో


ముప్పాళ్ల మండలం నార్నెపాడులో



మంగళగిరిలో జనసేన దీక్ష

ఉగ్రదాడులకు వ్యతిరేకంగా నిరసనలు

ప్రజాశక్తి - గుంటూరు, పల్నాడు జిల్లాల విలేకర్లు

కాశ్మీర్లోని పహల్గామ్‌లో ఉగ్రదాడికి నిరసనగా గురువారం క్రీడాకారులు నిరసన తెలియజేశారు. తాడేపల్లి ఉండవల్లిలోని దేవుడి మాన్యం గ్రౌండ్‌లో జరుగుతున్న ఉండవల్లి క్రికెట్ లీగ్ పోటీలు వద్ద క్రీడాకారులు కొవ్వత్తులు వెలిగించి నిరసన తెలిపారు. జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు జొన్న రాజేష్ మాట్లాడారు. చిలకలూరిపేటలో ప్రజా సంఘాలు నిరసన తెలిపాయి. నరసరావుపేట మండలంలోని ఎఎంరెడ్డి స్మారక మెమోరియల్ ఫార్మసీ కళాశాల విద్యార్థులు నరసరావుపేట పట్టణంలో నిరసన ర్యాలీ చేశారు. కళాశాల కార్యదర్శి అట్లూరి శాంతి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు. ఉగ్ర దాడుల్లో మృతులకు తెనాలిలోని జనసేన పార్టీ కార్యాలయం వద్ద నివాళు లర్పించారు. జామియా మసీదులో జమాయతే ఉలామా హింద్ ఆధ్వర్యంలో ముస్లిములు నిరసన తెలిపారు. మంగళగిరిలో జనసేన పార్టీ మౌన దీక్ష చేపట్టగా శాసన మండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్, నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, ఏపీ ఎం ఎస్ ఐ డి సి చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు దీక్షలో పాల్గొన్నారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు ఆధ్వర్యంలో సంఘం కార్యాలయంలో సంతాప సభ నిర్వహించారు. వినుకొండలోని శివయ్య స్తూపం సెంటర్ వద్ద జనసేన ఆధ్వర్యంలో ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త కొంజేటి నాగశ్రీను రాయల్ నిరసన దీక్ష చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, ఇతర సంఘాలు మద్దతు తెలిపాయి.

ఉదయం 9 గంటలకే వడగాల్పులు

ప్రజాశక్తి - మాచర్ల : వేసవి ఎండ తీవ్రత పెరుగుతోంది. గురువారం 44 డిగ్రీలకు ఉష్ణోగ్రత చేరడంతో జనం అల్లాడిపోయారు. ఉదయం 9 గంటల కంటే ముందే వడగాల్పులు ఉంటున్నాయి. కుటుంబ అవసరాలు తీరాలంటే కనీసం ఉదయం 11 గంటల వరకు మార్కెట్‌కు వస్తేనే అవసరమైన సరుకులు, సామాగ్రిని ఇంటికి చేర్చుకోగలం. ఎండ వేడిమి దెబ్బకు దాహం తీరని



పరిస్థితులు. ఒక ప్రక్క శరీరంలోని నీరంతా బయటకు చెమట రూపంలో రావటంతో నీరసం పలుకరిస్తుంది. డీహైడ్రేషన్ అని గుర్తిస్తే పర్వాలేదు కాని, ఎదో జరిగింది అని మాత్రం బయపడితే ఆసుపత్రి పాలు కావల్సిందే. ఇళ్ళ మధ్య సిమెంట్ రహదారులు, సిమెంట్ డ్రైనైజీలు, ఇంటి కప్పు సిమెంట్‌తో ఉండే పరిస్థితులు, ప్రధాన రహదారి మొత్తం తారు రోడ్డు. ఇక చుక్క నీరు ఇంకే పరిస్థితి లేదు. చెట్లు చూద్దాం అంటే ఎక్కడో ఒకటి. నీరు ఇంకని పరిస్థితులు, చెట్లు లేని ప్రాంతంగా ఉండే టౌన్‌లో ప్రజలు వర్షాకాలం ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూస్తున్నారు. ఎండ తీవ్రతతో రహదారులు ఖాళీ అవుతున్నాయి. ఎండ పెరుగుతుంది అని బాధ పడే వారే కాని, ఎండ నుండి రక్షణ పొందేందుకు ఇళ్ళ నుండి వచ్చే నీరు అక్కడే ఇంకిపోయిలా, చెట్లు పెంచటం లాంటి పనులకు మాత్రం ప్రజలు స్పందించటం లేదు.

మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహిస్తాం

ఎమ్మెల్యే గల్లా మాధవి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో మహిళా నాయకత్వాన్ని పెంచి, వారిని రాజకీయంగా ప్రోత్సహిస్తామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి హామినిచ్చారు. గురువారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో మహిళా నేతలతో మాధవి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలని అడిగి సమస్యలు తెలుసుకున్నారు. డివిజన్ లో ప్రజలు ఎదురుకొంటున్న సమస్యల్ని, చేయవలసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించారు. ప్రధానంగా శానిటేషన్ సమస్య అధికంగా ఉందని ఎమ్మెల్యే దృష్టికి మహిళలు తీసుకొనివచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... మహిళాశక్తికి తిరుగు లేదని నిరుపించారని, చంద్రబాబు అరెస్ట్ సమయంలో మహిళలు రోడ్డెక్కి తమ నిరసనని తెలియజేసారని, ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించటం మహిళల పాత్ర కీలకమన్నారు. కార్పొరేటర్లు మానం పద్మ శ్రీ, తేలుకుట్ల హనుమాయమ్మ, అడకా పద్మావతి,శ్రీవల్లి, టిడిపి నాయకులు దాసరి జ్యోతి, చెంబేటి మణికుమారి, లాం నవమి, గంటా మౌళిక,మునగ నూకాలమ్మ,నాగ జయంతి, బత్తుల రమణ, శివ లీల, పంచుమర్తి కల్పన, బెజవాడ రమ్య,బొంతు శివ జ్యోతి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గల్లా మాధవి

వేధింపులు భరించలేక మహిళ ఆత్మహత్య

ప్రజాశక్తి తెనాలి

గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసిన మహిళ చికిత్స పొందుతూ మృతి చెందింది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుడివాడకు చెందిన వివాహిత కామంచి ఆమని (42) అదే గ్రామంలోని పౌల్ట్రీ ఫారం లో పనిచేస్తుంది. అదే గ్రామానికి చెందిన పాలపర్తి మహేష్ ఆమె వెంట పడుతూ వేధించేవాడు. విషయం భర్తకు చెప్తే గొడవలు జరుగుతాయన్న భావనతో ఆమె మౌనంగా భరించింది. అతని ఆగడాలు సృష్టించటంతో పౌల్ట్రీ యజమానికి విషయం తెలిపింది. ఆమె మహేష్‌ను మందలించటంతో కొంతకాలం మౌనంగా ఉన్నప్పటికీ, తిరిగి వేధింపులు ప్రారంభించాడు. పైగా ఆమెమీద చెడు ప్రచారం ఊరంతా చేశాడు. దీంతో అమని మనస్థాపానికి గురై ఈనెల 23న కోళ్ల ఫారం లోనే గడ్డి మందు తాగింది. గమనించిన సిబ్బంది ఆమెను ఆసుపత్రికి తరలించగా, ఆమె భర్త పొన్నూరు ప్రైవేటు వైద్యశాలలో చేర్పించాడు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో గురువారం మృతి చెందింది. ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారంతో పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



విద్యార్థును అభినందిస్తున్న డైరెక్టర్లు, ప్రిన్సిపాల్

టెన్త్ ఫలితాల్లో సాయి అదిత్య విజయభేరి

ప్రజాశక్తి-గుంటూరు

పదవ తరగతి ఫలితాల్లో అతిసాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధించినట్లు స్కూల్ డైరెక్టర్లు మోదేపల్లి రవీంద్రబాబు, సూరె రామ్మోహన్‌రావు తెలిపారు. తమ పాఠశాల విద్యార్థులు షజ్జున 583, లోకేంద్రసాయి 583, ప్రవల్లిక రేణుశ్రీ 582, సాహిల్ షరీఫ్ 581 మార్కులు సాధించారన్నారు. అలాగే 550 మార్కులకుపైగా 52 మంది విద్యార్థులు సాధించారన్నారు. మొత్తం 99.5 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. ఆయా విద్యార్థులకు స్కూల్ డైరెక్టర్, ప్రిన్సిపాల్ సుజాత, వైస్ ప్రిన్సిపాల్ సీతామహాలక్ష్మి, ఎ.ఒ.కృష్ణారావు, సుబ్బరాయుడు అభినందనలు తెలిపారు.

హత్య కేసులో ఒకరికి జీవిత ఖైదు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వివాహేతర సంబంధం నేపథ్యంలో ఓ వ్యక్తిని నరికి హతమార్చినట్లు నేరం రుజువు కావడంతో నిందితుడు బాపట్ల జిల్లా బల్లికురవ మండలం వేమవరం గ్రామానికి చెందిన వడితే నాగేశ్వరరావు నాయక్ కు జీవిత ఖైదు రూ 1 వెయ్యి జరిమానా విధిస్తూ నరసరావుపేట 13వ అదనపు జిల్లా సెషన్స్ న్యాయ అధికారి నేతి సత్యశ్రీ గురువారం తీర్పు వెలువరించారు. హతుడు షేక్. ఖాదర్ బాబా (32), నిందితుడు నాగేశ్వరావు నాయక్ ది ఒకే ఊరు. ఖాదర్ బాబా చిలకలూరిపేట మండలం మురికిపూడి గ్రామంలో చికెన్ షాపు నిర్వహిస్తూ జీవిస్తుంటాడు. ఈ నేపథ్యంలో మురికిపూడికి చెందిన ఓ మహిళతో ఆయన సన్నిహితంగా ఉంటున్నాడు. అదే మహిళతో నిందితుడు నాగేశ్వరరావు నాయక్ కూడా గతంలో సన్నిహితంగా మెలిగాడు. సదరు మహిళతో ఖాదర్ బాబా పరిచయం అయిన పిదప ఆమె నిందితుడు నాగేశ్వరరావునాయక్‌ను దూరంగా పెట్టడాన్ని జీర్ణించుకోలేక 2019లో ఖాదర్ బాబాను మెడ, తలపై విచక్షణా రహితంగా హతమార్చాడు. మృతుని భార్య షేక్ షాహిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన చిలకలూరిపేట గ్రామీణ పోలీసులు ప్రాథమిక దర్యాప్తు అనంతరం కోర్టులో అభియోగ పత్రం దాఖలు చేశారు. విచారణలో నేరం రుజువు కావడంతో జీవిత ఖైదు విధించారు. ప్రాసిక్యూషన్ ను ఏపిపి దేశిరెడ్డి మల్లారెడ్డి నిర్వహించారు.

టైరు పేలి లారీ బోల్తా

డ్రైవర్, క్లీనర్‌కు స్వల్పగాయాలు

ప్రజాశక్తి-తెనాలిరూరాల్

తెనాలి విజయవాడ రహదారి నందివెలుగు వద్ద గురువారం లారీ బోల్తాపడింది . తెనాలి నుంచి సాల్ట్ ప్యాకెట్ల లోడుతో విజయవాడ వెళుతున్న లారీ అకస్మాత్తుగా టైరు పేలడంతో నందివెలుగు జాషువానగర్ వద్ద సంఘటన జరిగింది. వేగం నియంత్రణలో ఉన్నా లారి పక్కనే కాల్వలోకి దూసుకెళ్లి బోల్తాపడటం ఒక్కసారిగా ఎం జరిగిందో అర్థం కాలేదని డ్రైవర్ స్థానికులు తెలిపినట్లు సమాచారం. డ్రైవర్ తో పాటు క్లీనర్ స్వల్ప గాయాలతో బయటపడి, వైద్యసేవలు నిమిత్తం తెనాలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులకు ఎటువంటి పిర్యాదు అందలేదని తాలూకా ఎస్సై తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ద్విచక్ర వాహనాన్ని పాలవ్యాను ఢీకొన్న ఘటనలో యువకుడు మృతి చెందిన సంఘటన రెంటపాళ్ళ డిడి పాలెం గ్రామాల మధ్య గురువారం రాత్రి జరిగింది. ఈప్రమాదంలో సత్తెనపల్లి మండలం గుడిపూడి గ్రామానికి చెందిన చట్టు మహేష్ (24) అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు క్రోసూరులోని బజాజ్ ఫైనాన్స్‌లో పనిచేసేవాడు. పుట్టినరోజు కావడంతో తొందరగా పనులు ముగించుకొని ద్విచక్ర వాహనంపై రెంటపాళ్ళ డిడి పాలెం అబ్బూరు మీదుగా గుడిపూడి వెళ్ళే క్రమంలో మార్గమధ్యలో ఎదురుగా వస్తున్న పాలవ్యాను ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని తండ్రి సాంబశివరావు సత్తెనపల్లి ఎస్ ఎస్పీ డివిజన్ కార్యాలయంలో అంటెడర్‌గా పనిచేస్తున్నాడు. విషయం తెలుసుకున్న సత్తెనపల్లి రూరల్ పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని సత్తెనపల్లి ఏరియా ప్రభుత్వ వైద్య శాలకు తరలించారు. రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

దావా సమన్లు

మహారాజశ్రీ గుంటూరు 2వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

ఓం.యస్.నెం.828/2023

బిట్వీన్:

దంటు రఘునాథ రెడ్డి ....వాది

మరియు

చాగంటి రాజశేఖర్ రెడ్డి .... ప్రతివాది

టు,

చాగంటి రాజశేఖర్ రెడ్డి, తండ్రి.సత్యనారాయణ రెడ్డి, నివాసం: కుంచనపల్లి గ్రామం, తాడేపల్లి మండలం, గుంటూరు జిల్లా.

పై నెంబరు దావాను వాది, ప్రతివాదిపై అస్వాధీనపు తనఖా బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా సదరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని పర్యాయములు సమన్లు పంపిచినను మీకు ముట్టనందున ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు సమన్లు తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది.09-05-2025కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా కాని లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను.లేనిచో మీ పరోక్ష మందు విచారించి తీర్మానించబడును.

వాయిదా తేది:09-05-2025

వుయ్యూరు బాపిరెడ్డి,
ఈమని గోవరలక్ష్మి,
ఈమని అశోక్ రెడ్డి,
వాది తరపు అడ్వకేట్స్,
మంగళగిరి, గుంటూరు జిల్లా.

ఒరిజినల్ పాస్ పుస్తకము, టైటిల్ డీడ్ పాస్ పుస్తకములు పోయినవి.
సదరు పట్టా నెం 400, పాస్ బుక్ నెం 199237.

గుంటూరు జిల్లా, తుళ్ళూరు మండలం, ఐనవోలు గ్రామం, డోర్ నెం: 4-78 రు వాస్తవ్యులు అయిన బేతపూడి అంజయ్య గారి కుమారుడు బేతపూడి సంగారావు, వయస్సు 66 సం॥లు వారి ద్వారా సంజాయిషి పొందిన పిమ్మట యావన్మందికి తెలియజేయునది ఏమనగా...

నా యొక్క క్లయింట్ బేతపూడి సంగారావు గారికి పూర్వీకుల ద్వారా సంక్రమించినది. సదరు ఆస్థి గుంటూరు జిల్లా, తుళ్ళూరు మండలం, మందడం గ్రామం నందు సర్వే నెం 580 లో య.0.05 సెంట్లు వ్యవసాయ భూమి కలదు. ది.17-04-2025 న ఐనవోలు గ్రామం నుంచి తుళ్ళూరు బైకు పై వెళుతుండగా మార్గమధ్యంలో ఒరిజినల్ పాస్ పుస్తకము, టైటిల్ డీడ్ పాస్ పుస్తకములు పోయినవి. సదరు ఒరిజినల్ పాస్ పుస్తకము, టైటిల్ డీడ్ పాస్ పుస్తకముల కోసం ఎంత వెతికనను దొరకలేదు. కావున సదరు ఒరిజినల్ పాస్ పుస్తకము, టైటిల్ డీడ్ పాస్ పుస్తకము ఎవరికైనను దొరికినచో ఈ క్రింది అడ్రెస్స్ నకు తెలియపరచగలరు. అట్లు కానీ పక్షములో ఎవరైన ఏ విధమైన అన్యాక్రాంతము చేసినచో తగు చర్యలకు మీరే బాధ్యులు అగుదురు.

బుల్లా చందు, B.Tech, B.L.
బుల్లా రమేష్ బాబు, B.A., L.L.B
అడ్వకేట్ & నోటరి,
గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్
డోర్ నెం:5-517, రాజీవ్ సెంటర్,
మంగళగిరి **మంగళగిరి, గుంటూరు జిల్లా,**
తేది:24-04-2025 **సెల్ : 9394076578**

LOSS OF SSC MARKS LIST

I, Degala Koteswara Rao S/o Veera Swamy, age 43, R/o Mulakaluru Village, Narasaraopet Mandal, Palnadu Dist. A.P.

I Lost my original **SSC Marks List Bearing Roll No. 0279270** issued by Board of Secondary Education, while i was taking xerox at Rikshaw Centre, Prakash Nagar, Narasarao pet on 20-04-2025, After several attempts i could not trace it out. If anybody find please contact below No. **9676230752**

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా RACPC గుంటూరువారి సూచనలమేరకు యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, షేక్ అబ్దుల్ కరీమ్ తండ్రి. మొహమ్మద్ ఖాజా మస్తాన్ మరియు అతని సోదరుడు మొహమ్మద్ ఇర్ఫాన్ గార్లు నా క్లయింటును ఋణముకొరకు సంప్రదించియున్నారు. సదరు అబ్దుల్ కరీమ్ మరియు మొహమ్మద్ ఇర్ఫాన్ గార్లు దిగువ షెడ్యూలు దాఖలాఆస్తి వారి నాయనమ్మ గారైన జియాబున్నీసా బీబీ గారు ది.11-02-1966న దస్తావేజు నెం.546/1966గా కొనుగోలు చేశారాని తదుపరి ది.17-05-1999న దఖలు దస్తావేజు నెం.3041/1999 యస్.ఆర్.ఓ. గుంటూరు ద్వారా వారికి చెందజేసినారని అట్టి ఆస్తిని సదరు అబ్దుల్ కరీమ్ మరియు మొహమ్మద్ ఇర్ఫాన్ గార్లు ది.02-11-2024న భాగ పంపిణీ చేసుకొని దస్తావేజు నెం.74196/2024గా రిజిష్టర్ చేసుకొని యున్నారని, అట్టి ఆస్తికి చెందిన ఒరిజినల్ లింకు దస్తావేజు నెంబర్లు 3041/1999 మరియు 546/1966లు ది.16-11-2011న విశాఖ పట్టణం స్టీల్ ప్లాంట్ కో-ఆపరేటివ్ స్టోర్స్‌కు వెళుచున్నప్పుడు పోయినవని సదరు విషయమై స్టీల్ ప్లాంట్ పోలీసువారికి ఫిర్యాదుచేయగా దొరికియుండలేదని తెలిపి పోలీసువారు నాన్‌ట్రేసబుల్ సర్టిఫికేట్ ఇచ్చియున్నారని తెలుపుచూ నా క్లయింటు వద్ద దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఋణము పొందబోవుచున్నారు. కావున ఎవరికైనా పోయిన దస్తావేజుల పై గాని, దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిపైగాని ఏవిధమైన తనఖాలు, తాకట్లు, కోర్టు జప్తులు, ఇతర క్లయిములు వగైరాలు వున్నయెడల ఈ ప్రకటన తేది నుండి 7 రోజుల లోగా నాకు గాని, నాక్లయింటుకు గాని వ్రాతపూర్వకమైన ఆధారములతో తెలియజేయగలరు. గడువులోగా ఎటువంటి క్లయిములు వగైరా రాని యెడల నిష్పేచి ఆస్తిగా భావించి నాక్లయింటు సదరు షేక్ అబ్దుల్ కరీమ్ వగైరా గార్లకి ఋణం మంజూరు చేసెదరని తదుపరివచ్చు ఎట్టి క్లయిములు షెడ్యూలు ఆస్థిని గాని, నాక్లయింటు హక్కులను గాని బైండ్‌చేయజాలవు.

షెడ్యూలు: గుంటూరు డి॥ & సబ్.డి॥, గుంటూరు సిటీ మునిసిపల్ కార్పొరేషన్ ఏరియాలోని కోబాల్డ్ పేట 4వ లైను మసీదు ముందున్న టౌన్ సర్వే కానటువంటి గుంటూరు. డి.నెం. 21/1బిరు య.3-19సెంట్లు మింజుమలె మునిసిపల్ అసిస్‌మెంటు నెం.1928రు ప్రస్తుతపు అసిస్‌మెంటు నెం.5731రు డోరు.నెం.5-59-17రు ప్రస్తుతపు డోరు నెం.5-59-25రు లో చ.గ393లు స్తలము అందలి పాత బిల్డింగ్‌నకు **హద్దులు: తూర్పు:** రిజ్వాన పర్వీన్ గారి ఆస్తికి యీ ఆస్తి తాలూకు ప్రహరి గోడ హద్దు అ.60లు,**దక్షిణం:** ఆకుల రత్నం గారి ఆస్తికి యీ ఆస్తి తాలూకు డాబా గోడ హద్దు, అ.58లు,**పడమర:**యస్ బెనర్జి గారి డాబా గోడ హద్దు,అ.60లు, **ఉత్తరం:**అ.24లు వెడల్పు గల మునిసిపల్ కార్పొరేషన్ రోడ్డు హద్దు,అ.60లు.

దేశిరాజు వెంకట సాయినాథ్, న్యాయవాది
మారుతి క్రిప, 5వ లైను, అరండల్‌పేట, గుంటూరు-2. సెల్: 9440181424

మహరాజశ్రీ 16వ అదనపు జిల్లా జడ్జి కోర్టు
నందిగామ
IP 42 /2022

Between:-

వెన్నా లక్ష్మీ నారాయణ .... పిటిషనర్ (డెబిటర్)

మరియు

కొత్తా పురుషోత్తం & 2 ఇతరులు

R16 దేవరశెట్టి బ్రహ్మయ్య తండ్రి Not known HNo 4-22, Near Bustand, kodad

R24 షేక్ పెంటు సాహెబ్ తండ్రి Not known, మాదిపాడు గ్రామం, అచ్చంపేట మండలం, గుంటూరు జిల్లా .....రెస్పాండెంట్స్

పై నెంబర్ గల దావాలో R16, R24 లకు హైకోర్టు వారు నోటీసులు పంపినను తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున హైకోర్టు వారు ఈ 15-4- 2025 న ఉత్తర్వుల ప్రకారం పై నెంబరు గల IP. 42/2022 వాయిదా ది 9-5-2025 యున్నది. కావున పై దావాలోని R16, R24 రెస్పాండెంట్స్ పై కోర్టు వారు యెదుట ది 9-5- 2025న ఉదయం గం. 10:30 ని. లకు స్వయంగాగాని మీ న్యాయవాది ద్వారా గాని హాజరు కావాల్సియున్నది. హాజరుకాని యెడల మీ పరోక్షమున విచారించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

ఇట్లు

నందిగామ మన్నెం నారాయణరావు,
ది.20-4-25. అడ్వకేట్ & నోటరీ నందిగామ.

IN THE COURT OF THE MVACT CUM XI ADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
O.P.No. 2651 OF 2023

Between:

Bethapudi Sridhar ... Petitioner

AND

Mondru Priyanka and Others ...Respondents

To,

1. G. Ramesh, S/o. Mohan Rao, Aged 33 Years, Occ: Driver, R/o. 7-4B, Guttavaripalem, Pattiprolu, Guntur District-522257.

Please take notice that the above petitioner had filed the case for grant of compensation for the injuries sustained by name Bethapudi Sridhar, in a motor vehicle accident which occurred on 17-09-2023 under the limits of **P.S. Bantumalli.**

The above case is posted to **29-05-2025 at 10.30 AM** for your appearance and counter. If you fail to appear before this Hon'ble Court on specified date and time either in person or through an Advocate, else the case will be decided exparte.

[BY ORDER OF THE COURT]
Sd/- **K. ANAND REDDY,**
D. VENKAT RAMANA, Advocates
COUNSELS FOR THE PETITIONERS
Off: Flat No. 212, Jamuna Towers,
Opp: Yashoda Hospital, Malakpet,
Hyderabad-500036.
Cell: 9848052455, 9848051707

ప్రిన్సిపల్ సివిల్ జడ్జ్ (జూనియర్ డివిజన్)
నందిగామ వారి కోర్టులో
ఓ.ఎస్.నంబర్ 79 /2024

Beteeen

పెద్ది నాగరాజకుమారి ...... వాది

మరియు

నెల కుర్తి శివకుమారి
వద్దినేని త్రిలోక్ కుమార్ మరియు ఇతరులు ... ప్రతివాదులు

3వ ప్రతివాది :
వద్దినేని త్రిలోక్ కుమార్ , దొండపాడు గ్రామం, తుళ్లూరు మండలం, గుంటూరు జిల్లా. ఆంధ్రప్రదేశ్.

పై నెంబరు దావాలో 3వ ప్రతివాది అయిన వద్దినేని త్రిలోక్ కుమార్ పలుమార్లు దావా సమన్లు పంపినప్పటికిని మీరు పైకోర్టు వారి ఎదుట హాజరు కానందున, మీరు ది 05.05.2025 తేదీన ఉదయం 10:30 గంటలకు మీరు స్వయంగా గాని లేక మీ ప్లీడర్ గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు, లేనియెడల మీ పరోక్షములో తగిన ఉత్తర్వులు జారీ చేయుదురు అని ఇందుమూలంగా తెలియజేయడమైనది

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

వాయిదా తేదీ 05.05.2025

షేక్ సైదా, న్యాయవాది
నందిగామ-521185
సెల్ :9849383906



తొలి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులు కె.వెంకటకావ్య, పి.అక్షితషైనీ, బి.యశ్వంత్

కిడ్స్‌లో 100 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి - మాచర్ల : పదోవ తరగతి పరీక్షా ఫలితాల్లో స్థానిక కిడ్స్ పాఠశాల విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రన్సిపల్ జె.వి.ఎస్.ఆర్.కె. శాస్త్రి తెలిపారు. పరీక్షకు హాజరైన మొత్తం 102 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. కాకర్ల వెంకట కావ్య 593, పి.అక్షితషైని 585, బి.యశ్వంత్ 584 మార్కులతో మొదటి మూడు స్థానాలు సాధించారని, 36 మంది విద్యార్థులు 550కి పైగా, 66 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించారని వివరించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, అందుకు కృషి చేసిన ఉపాధ్యాయులను కెసిపి యాజమాన్యం అభినందించింది.

ప్రతిభ చాటిన విద్యార్థులకు ఎమ్మెల్యే అభినందనలు

ప్రజాశక్తి - మాచర్ల : 'పది' ఫలితాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి గురువారం ఒక ప్రకటనలో అభినందనలు తెలిపారు. కారంపూడి మండలం ఒప్పిచర్ల జెడ్‌పి పాఠశాల విద్యార్థిని అంగడి పావని చంద్రిక 600 మార్కులకు గాను 598 మార్కులు, మాచర్ల పట్టణం జిల్లా పరిషత్ బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని షేక్ సమీరా 596 మార్కులు సాధించటం పట్ల ప్రత్యేకంగా అభినందించారు. బాలుర కంటే బాలికలు బాగా రాణిస్తున్నారని, గతంలో బాలురులతో బాలికలు పోటీపడేవారని, ప్రస్తుతం బాలికలతో బాలురు పోటీపడాల్సి వస్తోందని పేర్కొన్నారు. బాలికల చదువులు మధ్యలో ఆపద్దని, వారు ఎంత వరకు చదువుకుంటే అంతవరకూ చదివించాలని తల్లిదండ్రులకు సూచించారు.



శ్రీ వివేకానంద విద్యానికేతన్ విజయ దుందుభి

ప్రజాశక్తి - పెదకూరపాడు: పదవ తరగతి ఫలితాల్లో మండలంలోని తాళ్లూరులోని శ్రీ వివేకానంద విద్యానికేతన్ విద్యార్థులు విజయ దుందుభి మోగించినట్లు ప్రిన్సిపల్ శిరీష తెలిపారు. సుమశ్రీ 587 మార్కులు సాధించి మండల స్థాయిలో బెస్ట్‌గా నిలిచినట్లు చెప్పారు. మొత్తం 71 మంది పరీక్షకు హాజరువగా 27 మంది 500కు పైగా మార్కులు పొందినట్టు తెలిపారు. 99 శాతం ఉత్తీర్ణత సాధించామన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు, వారికి సహకరించిన ఉపాధ్యాకులకు అభినందనలు తెలిపారు.

విజయ విద్యా విహార్ విజయభేరి

ప్రజాశక్తి - పెదకూరపాడు : పదవ తరగతి ఫలితాల్లో స్థానిక విజయ విద్యా విహార్ హైస్కూల్ విద్యార్థులు విజయ భేరి మోగించారు. వెదుళ్లపల్లి వెంకటశివ 587 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచినట్లు హెచ్‌ఎం నోముల కోటేశ్వరరావు తెలిపారు. 583 మార్కులతో గోరంట్ల కుసుమ, 580 మార్కులతో నోముల జశ్విత ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. 43 మంది పరీక్షకు హాజరువగా 12 మంది 500 పైగా మార్కులు పొందినట్టు హెచ్‌ఎం తెలిపారు. 96 శాతం ఉత్తీర్ణత సాధించామన్నారు. మండల మండలంలో ప్రథమంగా నిలిచిన విద్యార్థులకు, వారికి సహకరించిన ఉపాధ్యాయులకు పాఠశాల చైర్మన్ కొమ్మాలపాటి శ్రీధర్, సెక్రెటరీ శ్రీకాంత్ అభినందనలు తెలిపారు.



దాహం తీర్చని చలివేంద్రాలు

నిర్వహణ లోపాలతో అలంకారప్రాయంగా మారిన వైనం





ప్రజాశక్తి-పిడుగురాళ్ల

అసలే వేసవికాలం. భానుడు భగ భగలు తట్టుకోలేక దాహం తీర్చుకుందామంటే నీళ్ల దొరకడం కష్టమవుతోంది. చలివేంద్రాలు కొన్ని ఏర్పాటు చేసినా అవి గొంతు తడపకుండా నిరుపయోగంగా మారాయి. వాటిని చూసి ఆశగా వచ్చిన వారు నిరాశతో వెనుదిరుగుతున్నారు.

పట్టణంలో ప్రధాన రహదారుల్లో సంచరించేవారు, అనేక పనుల నిమిత్తం పట్టణానికి వచ్చే చుట్టపక్కల గ్రామాల ప్రజలు, పట్టణం నుండి ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు ఇలా అనేక మంది వేసవి తాపానికి తట్టుకోలేక గొంతు తడుపుకునేందుకు అందుబాటులో మంచినీరు లేక దాహం కేకలు వేస్తున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన చలివేంద్రాలు దాహర్తిని తీర్చడంలేదని ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు.

పట్టణంలోని జానపాడు రోడ్డు, మాచర్ల బస్టాండ్ సెంటర్, గుంటూరు బస్టాండ్ సెంటర్, పోలీస్ స్టేషన్ వద్ద మొత్తంగా నాలుగు చలివేంద్రాలను మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేశారు. మట్టి కుండలు పెట్టి తాటిఆకులతో పందిర్లు వేయించారు. పట్టణానికి చెందిన టిడిపి నాయకుడు కనిగిరి శ్రీనివాసరావు ఆయా చలివేంద్రాలలో తాగునీటిని ఉచితంగా అందిస్తామని ప్రకటించారు. ఏర్పాటు చేసిన కొద్ది రోజులు పాటు బాగానే ఉన్నా తర్వాత చలివేంద్రాల పర్యవేక్షణపై పట్టించుకోకపోవడంతో అవి నిరుపయోగంగా మారాయి. ఒక చలివేంద్రంలో కుండలు కూడా లేకపోవడం, మిగిలిన చలివేంద్రాలలో కుండల్లో నీరు పోయకపోవడం, తాగేందుకు గ్లాసులు లేకపోవడం, కుండలపై మూతలు పెట్టకపోవడం, కొన్ని కుండలకు ట్యాపులు విరిగిపోవడం ఇలా అనేక సమస్యలు నెలకొన్నాయి. అయినా ఎవ్వరూ పట్టించుకోకపోవడం లేదు. ఎండ వేడిని తట్టుకోలేక దాహంతో చలివేంద్రాల వద్దకు వచ్చిన వారు ఉసూరుమంటూ వెనుతిరుగుతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి చలివేంద్రాలను పగడ్బందీగా నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

కనీస వేతనాలు, పని భద్రత కోసం ధర్నా

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు

తమ సమస్యల పరిష్కారం కోసం ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో నరసరావుపేట మున్సిపల్ కార్మికులు గురువారం మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.సాల్మన్ మాట్లాడుతూ చనిపోయిన కార్మికుల స్థానంలో పని చేస్తున్న వారి కుటుంబ సభ్యులను ఆప్కాస్‌లో చేర్చి కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. డ్రైవర్ల లైసెన్స్ ఉండి రికార్డుల్లో పేరు నమోదైన డ్రైవర్లు మాత్రమే బండి నడపాలని, కార్మికులకు ఇఎస్ఐ కార్డులు ఇప్పించాలని డిమాండ్ చేశారు. వారంలో ఒక్కరోజు సెలవు అమలు చేయాలని, ఏ డివిజన్ డ్రైవర్లను ఆ డివిజన్‌లోనే పని చేయించాలని, పుష్ కార్ట్ అన్ని వార్డులకు సరిపడా ఏర్పాటు చేయాలని కోరారు. గతేడాది 16 రోజుల పాటు చేపట్టిన సమ్మె కాలానికి సంబంధించి రూ.3200, ఫిబ్రవరికి సంబంధించి రూ.6 వేల హెల్త్ అలవెన్స్‌లు ఇవ్వాలన్నారు. కార్మికులకు రావలసిన ఓటిపి నెంబరు కొంతమంది తెలియని కార్మికులవి కంప్యూటర్ ఆపరేటర్‌కు వచ్చేలా చేసి తద్వారా కార్మికుల పిఎఫ్ సొమ్ము కాజేయాలని చూస్తున్నారన్నారు. ప్రభుత్వం ఇచ్చే ఇంటి స్థలాలు ప్రతి మున్సిపల్ కార్మికునికి ఇవ్వాలన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్మికులు ఎం.వీరకుమార్, జీవరత్నం, నరసింహారావు, విజయలక్ష్మి పాల్గొన్నారు.



వాటర్ గ్రిడ్ స్థలాన్ని పరిశీలించిన అధికారులు

ప్రజాశక్తి - విజయపురిసౌత్ : జల్‌జీవన్ మిషన్ ద్వారా రూ.1200 కోట్లతో మాచర్ల నియోజకవర్గంతో పాటు పల్నాడు ప్రాంతానికి తాగునీటిని అందించేందుకు విజయపురిసౌత్‌లోని మేకల గొంది వద్ద వాటర్ గిడ్ పనులు చేపట్టనున్నారు. ఆ ప్రాంతాన్ని ఆర్‌డిఒ వి.మురళికృష్ణ, మార్కాపురం సబ్ డిఎఫ్ఒ వేణుగోపాల్, మాచర్ల తాహశీల్దార్ కిరణ్ కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ డిఇ కాశిరెడ్డి, ఇరిగేషన్ జెఇ హిమబిందు గురువారం పరిశీలించారు. సుమారు 20 ఎకరాల ప్రభుత్వ భూమిని వాటర్ గ్రిడ్ కోసం కేటాయించేందుకు సాగర్ జలాశయం వద్ద మేకల గొందిలోని ప్రాంతాన్ని గుర్తించారు.

మండల స్థాయిలో మోడల్‌స్కూల్ విద్యార్థి ప్రథమం

ప్రజాశక్తి-ఈపూరు



గోపాలుని నాగ సాయి తేజ, ఆలా రాజ్యలక్ష్మి, ఎ.శ్రీలక్ష్మి

పదో తరగతి ఫలితాలలో ఈపూరు మండలం 74.93 శాతం సాధించినట్లు ఎంఇఒ రామతులసి తెలిపారు. పరీక్షలకు 418 మంది విద్యార్థులకుగాను 415 మంది పరీక్ష రాయగా 311 మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. కొండ్రముట్ల జెడ్‌పి పాఠశాలలో 26 మందికిగాను అందరూ ఉత్తీర్ణులయ్యారు. ఏపీ మోడల్ స్కూల్‌లో 55 మంది విద్యార్థులకు గాను 42 మంది ఉత్తీర్ణత సాధించగా జి.నాగ సాయి తేజ 586 మార్కులతో మండలంలో ప్రథమ స్థానం నిలిచాడు. కీర్తన 580 మార్కులతో ద్వితీయ స్థానం, లక్ష్మీదివ్య 578 మార్కులతో తృతీయ స్థానాల్లో నిలిచారు. ఇనిమెళ్ల జెడ్‌పి పాఠశాలలో 59 మంది విద్యార్థులకు గాను 48 మంది ఉత్తీర్ణత సాధించగా ఆలా రాజ్యలక్ష్మి 580 మార్కులతో మండలంలో ద్వితీయ స్థానం సాధించారు. కేజీబీవీ పాఠశాలలో 35 మంది విద్యార్థినులు పరీక్ష రాయగా 31 మంది ఉత్తీర్ణత సాధించారు. ఎ.శ్రీలక్ష్మి 573 మార్కులు తెచ్చుకున్నారు. కొచ్చర్ల జెడ్‌పి పాఠశాలలో 42 మంది విద్యార్థులకు గాను 35 మంది ఉత్తీర్ణత సాధించారు. బొగ్గరం జెడ్‌పి పాఠశాలలో 39 మందికి గాను 35 మంది ఉత్తీర్ణత సాధించగా ఎ.ముప్పాళ్ల జెడ్‌పి పాఠశాలలో 71 మందికిగాను 57 మంది, ఈపూరు జెడ్‌పి పాఠశాలలో 89 మందికి గాను 34 మంది ఉత్తీర్ణత సాధించారు.



మొదది మూడుస్థానాల్లో నిలిచిన విద్యార్థులు సిహెచ్ సందీప్ కుమార్, తిమ్మిశెట్టి నవ్యశ్రీ, సిహెచ్ అంకిత

అచ్చంపేట మండలంలో 93 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి - అచ్చంపేట : పదో తరగతి పరీక్షల్లో మండలం నుండి 550 మంది పరీక్షలు రాయగా 510 మంది (93 శాతం) ఉత్తీర్ణులైనట్లు ఎంఇఒ ఏకుల ప్రసాద్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల పరంగా అచ్చంపేట జెడ్‌పి పాఠశాల విద్యార్థి సిహెచ్ సందీప్ కుమార్ 578 మార్కులతో ప్రథమ స్థానం సాధించగా తిమ్మిశెట్టి నవ్యశ్రీ 577, సిహెచ్ అంకిత 563 మార్కులతో తర్వాతి రెండు స్థానాల్లో నిలిచారని చెప్పారు. విద్యార్థులతోపాటు పాఠశాల హెచ్‌ఎం కళ్యాణి, ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాలలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించారని, ప్రైవేట్ పాఠశాలలు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారని అన్నారు.

కేంద్రీయ విద్యాలయంలో హోరాహోరీగా వాలీబాల్ పోటీలు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్



మండలంలోని రామకృష్ణాపురం కేంద్రీయ విద్యాలయంలో హైదరాబాద్ రీజియన్ స్థాయిలో అండర్-17 బాలబాలికల వాలీబాల్ పోటీలు గురువారం ప్రారంభమయ్యాయి. హైదరాబాద్ రీజియన్‌లో ఉన్న కేంద్రీయ విద్యాలయ విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. మొదటి రెండ్రోజులు బాలికలకు, తర్వాత రెండ్రోజులు బాలురుకు పోటీలు జరగనున్నాయి. తొలిరోజు పోటీల్లో సత్తెనపల్లి, హకింపేట, వాల్తేరు, తెనాలి, విజయవాడ, ఖమ్మం, బొల్లారం జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. పోటీలను కేంద్ర విద్యాలయ ప్రిన్సిపాల్ జగదీష్ కుమార్ గుప్తా, పీడీ కిరణ్‌రెడ్డి పర్యవేక్షిస్తున్నారు.

బ్లూ బెల్స్ విద్యార్థినికి 594 మార్కులు



డి.యశస్విని

ప్రజాశక్తి - అచ్చంపేట : బ్లూ బెల్స్ పాఠశాలలో చదువుతున్న మండలంలోని చెరుకుంపాలెం గ్రామానికి చెందిన డి.యశస్విని 594 మార్కులతో ప్రథమ స్థానం సాధించగా తాళ్లచెరువు గ్రామానికి చెందిన పూజశ్రీ సత్య 591 మార్కులతో ద్వితీయ స్థానం, కస్తల గ్రామానికి చెందిన బోడెపుడి జస్వంత్ 587 మార్కులతో తృతీయ స్థానాలు పొందారు. తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించారని బ్లూ బెల్స్ పాఠశాల ప్రిన్సిపాల్ మేరీ శ్రీలత ప్రత్యేక అభినందనలు తెలిపారు.

సిపిఎం నేత డాక్టర్ ఆర్.వెంకటరత్నంకు ఘన నివాళి



మాట్లాడుతున్న వై నేతాజీ



మాట్లాడుతున్న జి విజయకుమార్

ప్రజాశక్తి - ఫిరంగిపురం

ఫిరంగిపురం సిపిఎం సీనియర్ నాయకులు డాక్టర్ రావిపాటి వెంకటరత్నం సంస్మరణ సభ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం మధ్యాహ్నం జరిగింది ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సభలో సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై నేతాజీ మాట్లాడుతూ వెంకటరత్నం నీతి నిజాయితీగా పార్టీ నియమ నిబంధనలు పాటిస్తూ ఆయుర్వేద డాక్టరుగా మరియు ఆర్ఎంపీ డాక్టర్ గా పేదలకు ఉచితంగా సేవ చేశారని కొనియాడారు. యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని సమాజాభివృద్ధికి సేవలు అందించాలన్నారు. సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్ కుమార్ మాట్లాడుతూ వెంకటరత్నం చనిపోయేంతవరకు కూడా సొంత ఇల్లు లేదని నిస్వార్థంగా పార్టీ కోసం పని చేసిన గొప్ప వ్యక్తి అని కొనియడారు. ఫిరంగిపురం మండలంలోని 17 గ్రామ పంచాయతీలు ప్రజాశక్తి పత్రికను నడిపిన గొప్ప వ్యక్తి అని ఆయన సతీమణి వెంకటలక్ష్మి కూడా భర్త అడుగుజాడల్లో నడిచి ప్రజాశక్తి పత్రికను ఇంటింటికి వెళ్లి అందరికీ అందించిన వ్యక్తులు అని తెలిపారు. ఉద్యమం కోసం తన ప్రాణం పోయేంతవరకు పోరాడిన గొప్ప వ్యక్తి అని ఆయన బాటలో నడవడం వెంకటరత్నంకి అందించే నివాళులు అని అన్నారు. పల్నాడు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై రాధాకృష్ణ మాట్లాడుతూ వెంకటరత్నం ఆయుర్వేద డాక్టర్ గా ట్రైనింగ్ పొంది గవర్నమెంట్ ఉద్యోగం రావాలి అంటే కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉండాలని ఎర్ర జెండాను వదిలిపెట్టమని చెప్పిన వినకుండా ఉద్యోగం లేకపోయినా పరవాలేదు ఎర్రజెండాకి ప్రాముఖ్యతను ఇస్తాను అని చెప్పిన గొప్ప వ్యక్తి వెంకటరత్నం అని అన్నారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు పల్నాడు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అనుముల లక్ష్మీశ్వర రెడ్డి పల్నాడు జిల్లా కమిటీ సభ్యులు గుంటుపల్లి బాలకృష్ణ గుంటూరు మల్లీశ్వరి, పల్నాడు జిల్లా మహిళా అధ్యక్షురాలు గద్దె ఉమశ్రీ , పల్నాడు జిల్లా మహిళా కార్యదర్శి గుంటుపల్లి రజిని గుంటూరు జిల్లా నాయకులు బైరగాని శ్రీనివాసరావు ఫిరంగిపురం మండలం కార్యదర్శి షేక్ మస్తాన్వలి నాయకులు మార్పుల వెంగళరెడ్డి మహిళా అధ్యక్షురాలు ఎం లలిత కుమారి సిహెచ్ వెంకటేశ్వర్లు బాల ఏ అంకమ్మరావు గుంటుపల్లి వెంకటేశ్వరరావు డిప్యూటీ కలెక్టర్ రావిపాటి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



టాపర్లను అభినందిస్తున్న ఎంఇఒ ఖుద్దూస్

టెన్త్ ఫలితాల్లో భారత్‌పేట మున్సిపల్ హైస్కూల్ జయకేతనం

ప్రజాశక్తి-గుంటూరు : పదవ తరగతి ఫలితాల్లో భారత్‌పేటలోని నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల విద్యార్థులు జయకేతనం ఎగురు వేశారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె.సుజాత తెలిపారు. గురువారం గుంటూరు తూర్పు ఎంఇఒ ఖుద్దూస్ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందిం చారు. మొత్తం 35 మంది పరీక్ష రాయగా 12 మందికి 500లకు పైగా మార్కులు వచ్చాయన్నారు. వి.రోహిత్ 578, కెఎన్‌వి.దుర్గాసాయి 568, వి.సాయిస్వరూప్ 563, పి.మయూరి 561, డి.కీర్తి 556, బి.హర్షిత 549, ఎం.ఆనందలహరి 547, వి.మాధురి 546, ఆర్.శ్రీకృష్ణసాయి 546, కె.భవికషారోన్ 533, ఎస్.సూర్యసత్యతేజ 514, డి.హర్షవర్ధన్ 503 మార్కులు సాధించారు. ప్రథమ స్థానం సాధించిన రోహిత్‌కు ఎంఇఒ నగదు బహుమతి ఇచ్చి అభినంది ంచారు. కార్యక్రమంలో హెచ్ఎం తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులను అభిన్నందిస్తున్న స్కూల్ డైరెక్టర్

'పది' ఫలితాల్లో జైన్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో జైన్ హైస్కూల్ విద్యార్థులు విజయభేరి మోగించారని జైన్ హైస్కూల్ డైరెక్టర్ డాక్టర్ మొహమ్మద్ మున్ను తెలిపారు. ఈ సందర్భంగా స్కూల్ ఆవరణలో విద్యార్థులు బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. డాక్టర్ మహమ్మద్ మున్ను మాట్లాడుతూ తమ స్కూల్ విద్యార్థులు గుంటూరు వెంకటకావ్య 574, మొహమ్మద్ జొహర నుసరత్ 74, షేక్ షాపియా ముస్కాన్ 571, షేక్ ఫైజాన్ 571 కుర్ర నాగ వెంకట జస్వంత్ 568 గూడె శ్రీజ 565, షేక్ సోహెల్ 557, ఇంకా ఎక్కువ మంది 500కు పైగా మార్కులు సాధించారని తెలిపారు. విద్యార్థులను అభినందిం చిన వారిలో స్కూల్ ప్రిన్సిపాల్ కనకదుర్గ , ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ఉన్నారు.



అమృత్ వర్ధన్



డి జ్ఞానేశ్వరి



కె మనస్విని



హెచ్ మనోజ్

టెన్త్ ఫలితాల్లో కన్న స్కూల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు : పదవ తరగతి ఫలితాల్లో కన్న విద్యాసంస్థల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని కన్న విద్యా సంస్థల డైరెక్టర్ కన్న మాస్టారు తెలిపారు. కె.మనస్విని 588, ఎస్.పి.అమృతవర్ధన్ 584, డి.జ్ఞానేశ్వరి 583, హెచ్.మనోజ్ 580 మార్కులు సాధించారన్నారు. మొత్తం 56 మంది విద్యార్థుఉ 500లకుపైగా మార్కులు సాధించారన్నారు. ఆయా విద్యార్థులను కన్న మాస్టారు అభినందించారు.



పది ఫలితాల్లో ప్రతిభా చూపిన వారికి అభినందనలు

ప్రజాశక్తి - చేబ్రోలు

పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ఫలితాలలో నారాకోడూరు జిల్లా పరిషత్ హైస్కూల్, విద్యార్థులు విజయ్ దుందుభి మోగించారని ప్రధానోపాధ్యాయులు ఎ ఏడుకొండలు తెలియజేశారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన విద్యార్థుల అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పాఠశాలలో మొత్తం174 మందికి గాను 146 మంది ఉత్తీర్ణులయ్యారని, 84శాతం ఉత్తీర్ణత నమోదు అయ్యిందని అన్నారు . అత్యధిక మార్కులు సాధించిన వై మోర్య భూషణ్ 585 , పి సతీష్ 579 , పి తేజ. 574 , ఎం గౌతమీ 567, ఎండీ మిస్బ హుల్ హాక్ 562 , మార్కులతో ప్రథమ,ద్వితీయ,తృతీయ స్థానాలు సాధించారని తెలిపారు. 21 విద్యార్థులు 500 మార్కులు పైన సాధించారు అన్నారు.ప్రథమ శ్రేణిలో 96 విద్యార్థులు , ద్వితీయశ్రేణిలో 27 విద్యార్థులు , తతీయ శ్రేణిలో 23 విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు అన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు పాఠశా ల మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ సభ్యులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు అభినందనలు తెలియజేసారు విజేతలకు జరిగిన అభినందన కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం వెంకటేశ్వరావు ఏ శ్రీనివాసరావు నాగేశ్వరావు కె ప్రసాద్ మంగళ గౌరీ విశ్వేశ్వరరావు విద్యార్థులు పాల్గొన్నారు.



టి ఉషశ్రీ సాయి



జె హిమజ సాయి



కె చరణ్ తేజ

సెయింట్ ఫ్రాన్సిస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో పదవ తరగతి ఫలితాల్లో నూరుశాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పట్టణంలో గల సెయింట్ ఫ్రాన్సిస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు ఈ సంవత్సరం 10వ తరగతి ఫలితాల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లుగా స్కూల్ డైరెక్టర్ కెవి ఫ్రాన్సిస్ గురువారం తెలిపారు. 54 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 54 మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. అదేవిధంగా 500 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 22 మంది ఉన్నారని తెలిపారు. టి ఉషశ్రీ సాయి 579 మార్కులు, కే చరణ్ తేజ 577 మార్కులు, జె హిమజా సాయి 576 మార్కులు సాధించినట్లుగా తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులను అభినందిస్తున్నట్లుగా తెలిపారు.



నౌషద్‌అలీ



కె దిలీప్



రాజశేఖర్

పది ఫలితాల్లో రాయల్ విజయకేతనం

ప్రజాశక్తి- తాడేపల్లి

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో నులకపేటలోని రాయల్ హై స్కూల్ విజయకేతనం ఎగురవేసినట్లు ప్రిన్సిపల్ ఆజాద్ తెలిపారు. 74 మంది పరీక్షకు హాజరుకాగా 71 మంది 96శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.వీరిలో500 పైగా మార్కులు సాధించిన వారు అధిక సంఖ్యలో ఉన్నారని చెప్పారు. అనుభవజ్ఞులు, సుశిక్షితులైన ఉపాధ్యాయులు ద్వారానే ఈ ఫలితాలు సాధ్యమైనాయని పేర్కొన్నారు. చక్కటి హ్యాండ్ రైటింగ్ నేర్పటం తో పాటు స్టడీ తరగతులు, స్పోకెన్ ఇంగ్లీష్, కమ్యూనికేషన్స్ స్కిల్స్ పై ప్రత్యేక శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు. ఈ విజయానికి కారణమైన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు.



ఎండి మున్వర్



కెవి తులసి



ఎండి సుబాని

నంబర్ వన్ శ్రీ ప్రతిభ హైస్కూల్

ప్రజాశక్తి - తాడేపల్లి: మార్కులు లోనైనా.... గ్రేడులు లోనైనా.... నిజాయితీగా ఫలితాలు ప్రకటించడంలోనైనా నెంబర్ వన్ విద్యాసంస్థగా తాము ఉన్నట్లు తాడేపల్లి సుందరయ్య నగర్, శ్రీ మహాత్మా గాంధీ గార్డెన్స్‌లో గల శ్రీ ప్రతిభ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు కే లక్ష్మీ ప్రసాద్, కరస్పాండెంట్ కే లక్ష్మీ ప్రసన్న తెలిపారు. ఈ సంవత్సరం 10 ఫలితాలలో 94 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. 554 మార్కులతో ఎండి మున్వర్ పాఠశాల టాపర్గా నిలవగా, కె.వి తులసి 544, ఎండి సుభాని 532 మార్కులతో ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారని పేర్కొన్నారు. వ్యక్తిగత పర్యవేక్షణతో పాటు శారీరక, మానసిక వికాసానికి క్రీడలు, సాహిత్య చర్చలు, పత్రిక పటనాలు పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ విజయానికి కారణమైన వారిని అభినందించారు.

జిల్లాలో బెస్ట్ మేడికొండూరు జెడ్‌పి హైస్కూల్స్

ప్రజాశక్తి - మేడికొండూరు



డి కార్తీక్

మేడికొండూరు మండల ంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్తు హైస్కూల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. పదో తరగతి పరీక్ష ఫలితాలలో పేరేచర్ల సింగు సీతారామయ్య జిల్లా పరిషత్ హై స్కూల్ కి చెందిన డి కార్తీక్ 579 మార్కులతో ప్రభుత్వ పాఠశాలల పరిధిలో ప్రథమ స్థానం లో నిలిచాడు. ఈ సందర్భంగా విద్యార్థిని యు టి ఎఫ్ జిల్లాకార్యదర్శి యం గోవిందయ్య,పాఠశాల ప్రధానోపాధ్యా యులు కె శ్రీనివాసరావు , పాఠశాల అధ్యాపక సిబ్బంది గురువారం మంచి ర్యాంకు సాధించిన కార్తీక్‌ను అభినందించారు.

ఇంటెల్ హైస్కూల్ మండలంలో ఫస్ట్ ర్యాంక్

ప్రజాశక్తి - మేడికొండూరు



ఎం బాలగాయిత్రి



టి స్వాతి

పదో తరగతి ఫలితాల్లో మండలంలోని పేరేచర్ల ఇంటెల్ హైస్కూల్ విద్యార్థులు విజయదుంబిబి మోగించారు. మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. ఇంటెల్ పబ్లిక్ స్కూల్ విద్యార్థిని మద్దిబోయిన బాల గాయత్రి 589 మార్కులతో స్కూల్ టాపర్‌గా నిలవడమే కాకుండా, మండలంలో వున్న 14 హైస్కూల్స్, ఫిరంగిపురం మండలం లో వున్న స్కూల్స్‌లో కూడా టాపర్‌గా నిలిచింది. యడ్లపాడు మండలంలోని పుట్టకోట గ్రామంలోని సామాన్య రైతు మద్దిబోయిన రామ కనకారావు కుమార్తె గాయిత్రిని పాఠశాలలో నిర్వహించిన అభినందన సభలో సన్మానించారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ డాక్టర్ కోనూరి జయకుమార్ మాట్లాడుతూ స్కూల్లో పదవ తరగతి పరీక్షలు రాసిన 135 మంది విద్యార్థినీ విద్యార్థులు పాస్ అవ్వటం ఆనందంగా ఉందని అన్నారు. సరాసరి స్కూల్లో అన్ని సబ్జెక్టుల లలో 82.14శాతం సాధించడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. ప్రిన్సిపల్ కోనూరి రాణి జయకుమార్ మాట్లాడుతూ కేవలం చదువు ఒక్కటే కాకుండా, పిల్లల సంపూర్ణ వికాసం పొందాలని, ఆ దిశగా ఇంటెల్ స్కూల్ పనిచేస్తుందని అన్నారు, ఆటలు, పాటలు, కళలు, ఎన్ సి సి, స్కౌట్స్ అండ్ గైడ్స్, ఏటీయల్ ల్యాబ్, సైన్స్ ఎగ్జిబిషన్, పర్యావరణ పరిరక్షణ, పారిశుధ్యం మొదలగు విద్యార్థినీ విద్యార్థులకు ప్రతిభకు పదును పట్టడం జరుగుతుందన్నారు. మంచి ఫలితాలు సాధించేందుకు కష్టపడిన అధ్యాపక సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు

పేదింటిలో వెల్లివిరిసిన విద్యా కుసుమం

590 మార్కులు సాధించిన సుజనకు పలువురు అభినందన

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్



సెంటు వ్యవసాయ భూమి కూడా లేని తండ్రి చిన్న ట్రాక్టర్‌తో పొలం దున్నుకుంటూ, వ్యవసాయంపై ఆధారపడిన పేద కుటుంబంలో జన్మించిన దాశెట్టి సుజన చదువుకు ఏ పేదరికం అడ్డు రాదని నిరూపించింది. ఎంటిఎంసీ పరిధిలోని కుంచనపల్లి గ్రామానికి చెందిన దాశెట్టి కుటుంబరావు చిన్న కుమార్తె దాశెట్టి సుజన బుధవారం వెలువడిన పది ఫలితాల్లో 600 మార్కులకు 590 మార్కులు సాధించి తాను చదువుకుంటున్న తాడేపల్లి పట్టణం, సుందరయ్య నగర్ ప్రగతి స్కూల్లో టాపర్‌గా నిలిచింది. తాను చదువుకుంటున్న పాఠశాలలను కాక, గ్రామంలో అత్యధిక మార్కులతో పదవ తరగతి ఉత్తీర్ణరాలైన సుజనను గ్రామానికి చెందిన జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు మేకల రాజా ఆ విద్యార్థిని, తండ్రిని కలిసి, అభినందనలు తెలిపారు. సుజనా పై చదువులకు తాను అండగా ఉంటానని రాజా ప్రోత్సహించారు.

ఆరో రోజుకు చేరుకున్న జాతీయ స్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రదర్శన

ప్రజాశక్తి - వినుకొండ

వినుకొండ మండలం మదమంచి పార్టీ వీరాంజనేయ స్వామి వారి తిరుణాళ్ళ సందర్భంగా జరుగుతున్న ఎడ్ల బల ప్రదర్శన గురువారం ఆరో రోజుకు చేరుకుంది. గత ఆరు రోజులుగా మక్కిన చినరామయ్య ఆడిటోరియంలో వేలాది మంది ప్రజల సమక్షంలో ఒంగోలు జాతి ఎద్దులు బండ బరువు 1600 కేజీలు సబ్ జూనియర్స్ విభాగానికి మొత్తం 10 జతలు పాల్గనగా ప్రకాశం జిల్లా నాగోల్ పాడు మండలం మద్దిరాల గ్రామానికి చెందిన పుచ్చకాయల శేషాద్రి చౌదరి ఎద్దులు 4788- 9 అడుగులు మొదటి బహుమతి 60 వేల రూపాయలు బోడెపూడి నిర్మల భర్త వెంకటేశ్వర్లు కనబరులపూడి వారు అందజేశారు రెండవ బహుమతి హైదరాబాదుకు చెందిన ప్రగతి రిసార్ట్స్ ప్రీతిక రామకఅష్ణ ఎద్దులు 4775-3 అడుగులు లగాయి వీరికి రెండవ



బహుమతి 50వేల రూపాయలు కట్ట పెద్ద పేరయ్య కట్ట కోటయ్య నరసయ్య నలబోతు కోటేశ్వరరావు చేతుల మీదుగా అందజేశారు. మూడవ బహుమతి కృష్ణాజిల్లా పెనమలూరు తాలూకా పెద్ద పులిపాక గ్రామం గరికపాటి శ్రీధర్ ఎద్దులు 4250 అడుగులు లాగా వీరికి ప్రైజ్ మనీ 40 వేల రూపాయలు మక్కిన బాలకోటయ్య హనుమయ్య సురాబత్తిని హనుమంతరావు కోటప్ప నగర్ వారు అందజేశారు నాలో బహుమతి కృష్ణాజిల్లా మల్లవల్లి గ్రామం అక్కినేని ముకుల్ సత్య చౌదరి ఎద్దులు 3750 అడుగులు లాగా వీరికి 30 వేల రూపాయలు, సన్న బోయిన శ్రీనివాసరావు మద్ది రెడ్డి కేశవరెడ్డి దాట్లవారిపాలెం వారు అందజేశారు ఐదవ బహుమతి పల్నాడు జిల్లా నకరికల్లు మండలం రూపెనగుంట్ల వి ఎస్ సి హాస్పిటల్ వారి ఎద్దులు 35 01-6 అడుగులు లాగా వీరికి ప్రైజ్ మనీ 25వేల రూపాయలు గుంటూరు పుల్లయ్య ఆంజనేయులు ఏనుగుపాలెం వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజ్మెంట్ కమిటీ వారు మక్కెన వెంకటరావు ప్రెసిడెంట్ అనుమల సుబ్బారెడ్డి వైస్ ప్రెసిడెంట్ మాదాల చిరంజీవి జక్కిరెడ్డి అబ్బిరెడ్డి కూచిపూడి చిన్న వెంకటేశ్వర్లు చాగంటి యోగేశ్వరరావు పావులూరి సుబ్బారావు మాదినేని సుబ్బారావు నాదెండ్ల వెంకటరామయ్య గరిమిడి నారాయణ మక్కెన సుబ్బారావు కూచిపూడి సుబ్బారావు నంబూరి కృష్ణారెడ్డి సూరాబత్తుని హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం నిర్వహించిన మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి

ప్రజాశక్తి - మాచర్ల రూరల్



కులమాతాలకు అతీతంగా మనుషులంతా ఒక్కటే నని చాటటానికే అన్నదాన కార్యక్రమం ప్రతి ఏడాది నిర్వహించటం జరుగుతుందని మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు అన్నారు. శ్రీ లక్ష్మి చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం స్వామివారికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో 16వ రోజు పండుగను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.



ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఇటీవల విడుదలైన పది ఫలితాల్లో పట్టణ స్థాయిలో ప్రధమ,ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థుల్ని, వారి తల్లి దండ్రుల్ని ప్రత్యేకంగా ప్రత్తిపాటి పుల్లారావు గురువారం నాడు పండరీపురంలోని తన నివాసంలో అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రతి ఒ క్కరూ ఉన్నత చదువుల్లో మరింత బాగా రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నాయకులు స్కూల్ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ సుజాత

ప్రజాశక్తి - పెదకూరపాడు



పెదకూరపాడు సామాజిక ఆరోగ్య కేంద్రం (సీహెచ్సీ)లో గైనకాలజిస్ట్ డాక్టర్ కూచిపూడి సుజాత గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు మెడికల్ ఆఫీసర్ విద్యకు ఆమె బాధ్యతలు స్వీకరిస్తూ రిపోర్టును అందించారు. ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన ప్రసవ సేవలు అందిస్తానని ఆమె తెలిపారు.

కలెక్టరేట్‌లో పంచాయతీ రాజ్ దినోత్సవం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

గ్రామాలలో నిర్మాణాత్మక పురోగతి, మౌలిక వసతుల ఏర్పాటుకు పంచాయతీ రాజ్ చట్టం ఎంతో ఉపయోగ పడుతుందని జిల్లా రెవిన్యూ అధికారి ఇ.మురళి అన్నారు. నరసరావుపేట కలెక్టరేట్ లో పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో గురువారం జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో డిప్యూటి కలెక్టర్ శ్రీరాములు, జిల్లా విద్యా శాఖాధికారిణి ఎల్ చంద్రకళ, పంచాయతీ రాజ్ ఎస్.ఇ తదితరులు పాల్గొన్నారు.

వినుకొండ ఉపాధ్యాయునికి డాక్టరేట్

ప్రజాశక్తి - వినుకొండ

స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయిని వి.పద్మ కు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రధానం చేసింది. తెలుగు ప్రాచ్య భాషా విభాగాధిపతి ఆచార్య ఎన్.వి. కఅష్ణారావు పర్యవేక్షణలో " సలీం కథాసాహిత్యానుశీలన "అనే అంశంపై చేసిన పరిశోధ నకు గాను విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రధానం చేసింది. ప్రధానోపాధ్యాయురాలు కె.నాగలక్ష్మీ, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

28 నుంచి వేసవి చిత్రకళా తరగతులు

ప్రజాశక్తి - వినుకొండ

ఈనెల 28వ తేదీ నుంచి జెస్టిస్ ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో వేసవి చిత్రకళా తరగతులు ప్రారంభిస్తున్నట్లు అకాడమీ డైరెక్టర్ ప్రముఖ చిత్రకారుడు వజ్రగిరి జెస్టిస్ తెలిపారు. క్లాసుల తదనంతరం అందరికీ బెస్ట్ పార్టిసిపెంట్ సర్టిఫికెట్స్ అందజేస్తామని తెలిపరు.

విద్యా వ్యవస్థలో సంస్కరణలకు ప్రతిఫలం పది ఫలితాలు: చీఫ్ విప్ జీవీ

ప్రజాశక్తి - వినుకొండ



విద్యా వ్యవస్థలో సంస్కరణలకు ప్రతిఫలం పదవ తరగతి ఫలితాలేనని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఈసారి అనేక మంది కార్పొరేట్ విద్యార్థులకు దీటుగా కఠోర శ్రమ, అంకిత భావంతో అత్యధిక మార్కులతో సర్కారు విద్యావ్యవస్థ బలాన్ని చాటి చెప్పారన్నారు. వీరంతా రాష్ట్రంలోని ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తారన్నారు. పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు గురువారం ఈమేరకు అభినందనలు తెలిపారు. చీఫ్ విప్ జీవీ. పదో తరగతి పరీక్షల్లో 591 మార్కులు సాధించిన వినుకొండ, విఠంరాజుపల్లె జడ్పీ బాలికోన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థినులు జె. ఖతిజ, విప్పర్ల చాతుర్య, చీకటీగలపాలెం ఆదర్శ పాఠశాల విద్యార్థి టి. సాయిరాంకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్



గ్రామాల అభివృద్దే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సత్తెనపల్లి మండలం భీమవరం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామంలో ఎనిమిది లక్షల రూపాయలతో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్. మరియు ఎనిమిది లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన సైడ్ డ్రైన్స్, ఐదు లక్షల రూపాయలతో నిర్మించిన కల్వర్టును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు ఆళ్ళ అమరేశ్వరరావు టిడిపి నాయకులు మక్కుపాటి రామచంద్రరావు, తోరటి వెంకట్రావు దరువూరి నాగేశ్వరరావు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

పంచాయతీలు అభివృద్ధి చెందినపుడే దేశం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని సత్తెనపల్లి ఎంపిడిఓ బండి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. జాతీయ పంచాయతీరాజ్ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో, ఈఓపిఆర్డీ ఎ.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. మండలంలో ఉత్తమ సేవలు అందిస్తున్న పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్ లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ రామ్మోహన్ సింగ్, ఆర్డబ్ల్యూఎస్ ఎఈ భావన, ఎంఈఓ,ఎ. శ్రీనివాసరావు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - క్రోసూరు

క్రోసూరు పంచాయతీ కార్యాలయంలో ఘనంగా 32వ జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం నిర్వహించారు. సర్పంచ్ మల్ల చందమామ, ఉప సర్పంచ్ షేక్ మస్తాన్ గ్రామ సభ నిర్వహించారు. జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలదండలతో ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కె.వెంకయ్య,



మాట్లాడుతున్న ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి

జూనియర్ సహాయకులు ఏ. ఆదినారాయణ, సచివాలయం 1,2,3. సిబ్బంది పాల్గొన్నారు. .

ప్రజాశక్తి - వినుకొండ

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో వెంకట రవి గారు మాట్లాడారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు ఇన్చార్జి ఈవోపీఆర్‌డి, స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ ప్రభాకర్ రావు, పంచాయతీ కార్యదర్శులు సుబ్బారెడ్డి, ఎలీషా వెంకటకఅష్ణ శ్రీనివాసరావు శ్రీధర్, గౌస్ మరియు మన్సూర్ విజయలక్ష్మి మూర్తి రెడ్డి రాజేశ్వరి పాల్గొన్నారు.

పట్టణంలో ఆక్రమణల తొలగింపు...

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



నరసరావుపేట పట్టణం పల్నాడు రోడ్డులోని రోడ్డు మార్జిన్, ఫుట్ పాత్, డ్రైనేజీలను ఆక్రమించి నిర్మించిన నిర్మాణాలను గురువారం మున్సిపల్ అధికారులు తొలగింపు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎం. జస్వంతరావు మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో ఆక్రమించి నిర్మించిన నిర్మాణాలను తొలగించమని గతంలో పలుమార్లు తెలియజేశామన్నారు. అయినా కొందరు ఆక్రమణదారులు స్పందించకపోవడంతో ఆక్రమణలను తొలగించడం జరుగుతుందన్నారు. ఆక్రమణలు తొలగించిన ప్రాంతంలో తిరిగి ఎవరైనా ఆక్రమిస్తే, చట్టపరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందని హెచ్చరించారు.

టెన్త్‌లో వంకాయలపాడు జెడ్పీ హైస్కూల్ ప్రతిభ

ప్రజాశక్తి - యడ్లపాడు



జంపని సాగర్

వంకాయలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి ఫలితాల్లో మంచి ఫలితాలను సాధించిందని హెచ్ఎం జాలాది రవి తెలిపారు. పరీక్ష లకు హాజరైన 29 మంది విద్యార్థుల్లో 28 మంది ఉత్తీర్ణత సాధించి 97 శాతం ఉత్తీర్ణతను నమోదు చేశారు. పాఠశాల విద్యార్థులు జంపని సాగర్ 555 మార్కులు, షేక్ ఆయేషా 543 మార్కులు, పల్లపు అంకిత 499 మార్కులతో హైస్కూల్ టాపర్లుగా నిలిచారు.

93.5శాతం ఉత్తీర్ణత సాధించిన లింగారావుపాలెం జెడ్పీ హైస్కూల్



నక్కా మేఘన

లింగారావుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి ఫలితాల్లో 93.5 శాతం ఉత్తీర్ణత సాధించారని హెచ్ఎం కెవి రామిరెడ్డి తెలిపారు. మొత్తం 46 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 43 మంది విజయాన్ని సాధించారు. పాఠశాల విద్యార్థులు నక్క మేఘన 565 మార్కులు, బి. యశస్విని 563 మార్కులు, ఎం. స్వీటీ 563 మార్కులు, కే. అమృత వర్షిని 555 మార్కులతో హైస్కూల్ టాపర్లుగా నిలిచారు.

యడ్లపాడు జెడ్పీహైస్కూల్‌ల్లో 78.3శాతం ఉత్తీర్ణత



పి.సమీర

పదో తరగతి పరీక్షల్లో ఎడ్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మెరిశారు. మొత్తం 37 మంది పరీక్షలకు హాజరై, 29 మంది ఉత్తీర్ణత సాధించడంతో పాఠశాల 78.3 శాతం ఉత్తీర్ణత నమోదుచేసింది. పాఠశాల విద్యార్థినులు పి. సమీరా 562 మార్కులు, ఎస్. ప్రణీత 517 మార్కులు, జి. అనూష 507 మార్కులతో స్కూల్ టాపర్స్‌గా నిలిచారని పాఠశాల హెచ్ఎం జి విజయభారతి తెలిపారు.

నారాయణ ఇంగ్లీష్ మీడియం విద్యార్థుల విజయకేతనం

10వ తరగతి పరీక్ష ఫలితాలలో నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఎడ్లపాడు విద్యార్థులు మండల స్థాయిలో అత్యధికముగా 500 పైనమార్కులు (33 మంది) సాధించారని ప్రిన్సిపాల్ చెరుకూరి సృజన తెలిపారు. అత్తోట శ్యాంప్రసాద్ 569, షేక్ షౌకత్ ఆలీ, 565, జయరామిరెడ్డి 565, జి వంశీకృష్ణ565, స్కూల్ ప్రిన్సిపాల్ సిహెచ్ సృజన, స్కూల్ డైరెక్టర్ & కరస్పాండెంట్ శ్రీ పోపూరి వెంకటేశ్వర్లు, శ్రీ పోపూరి బ్రహ్మానందం ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అభినందనలు తెలియచేశారు.

ప్రభుత్వ పాఠశాలల జయభేరి

పదవ తరగతి పరీక్ష ఫలితాలు బుధవారం విద్యాశాఖ వెల్లడించింది. 2024 -25 విద్యా సంవత్సరంలో పదో తరగతి వార్షిక పరీక్షలకు యడ్లపాడు మండలం పరిధిలోని 11 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల నుండి 410 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 323 మంది ఉత్తీర్ణతను సాధించారు. దీంతో 78.78 శాతం ఉత్తీర్ణతను నమోదు చేసుకుంది.

నిమ్మ తోటకు నిప్పు పెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు

ప్రజాశక్తి - క్రోసూరు

క్రోసూరు మండలం ఊటుకూరు లోని ఇంట హరినాధ్ రెడ్డి కి సంబంధిన నిమ్మ తోటను గుర్తు తెలియని వ్యక్తులు బుధవారం రాత్రి దగ్ధం చేసినట్లు అయన తెలిపారు. 75 టేకు చెట్లు, 26 నిమ్మ మొక్కలు పూర్తిగా దగ్దమయ్యాయని తెలిపారు. 5 లక్షలు ఆస్థి నష్టం జరిగినట్లు తెలిపారు. గురువారం క్రోసూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా పోలీస్ సిబ్బంది విచారణ జరుపుతున్నట్లు తెలిపారు.

క్లాప్ ఆటో డ్రైవర్ల సమ్మె విరమణ

ప్రజాశక్తి - మంగళగిరి
మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న క్లాప్ ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ క్లాప్ ఆటో డ్రైవర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయం ఎదుట జరుగుతున్న సమ్మె గురువారం విరమించారు. 18 రోజులు పాటు సమ్మె జరిగింది. రెండు నెలల వేతనాలు కాంట్రాక్టర్ చెల్లించడం జరిగింది. ఈ ఎస్ ఐ, పిఎఫ్ ఈ సంవత్సరం జూన్ నెలలో వేస్తామని కాంట్రాక్టర్ రాతపూర్వకంగా ఇవ్వడంతో గురువారం సమ్మె విరమించినట్లుగా సిఐటియు జిల్లా నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య తెలిపారు. ఇచ్చిన హామీ మేరకు జూన్ నెలలో ఈఎస్ఐ, పిఎఫ్ వేయకపోతే తిరిగి ఆందోళన చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లాప్ ఆటో డ్రైవర్ల యూనియన్ అధ్యక్షులు డి రవి, కార్యదర్శి ఎం రవి, యూనియన్ నాయకులు ఎం.యోహాన్, జె.శ్రీకాంత్, ఆర్.కృష్ణ, సిఐటియు నాయకులు వై.కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.


సమ్మె శిబిరంలో ఉన్న క్లాప్ ఆటో డ్రైవర్లు.


మాట్లాడుతున్న సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు

ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పనిచేసిన వ్యక్తి షంషేర్ ఖాన్

ప్రజాశక్తి - మంగళగిరి
మంగళగిరి పట్టణంలో ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పనిచేసిన వ్యక్తి షంషేర్ ఖాన్ అని సిపిఎం సీనియర్ నాయకులు జె వి రాఘవులు అన్నారు. గురువారం షంషేర్ ఖాన్ తొమ్మిదవ వర్ధంతి సందర్భంగా మంగళగిరి పట్టణంలో కొత్త బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన మజ్జిగ కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పట్నంలోని బాపనయ్య నగర్ కాలనీ ఏర్పాటులో కీలకపాత్ర పోషించారని అన్నారు. బడుగు బలహీన వర్గాల సమస్యల్లో పరిష్కారానికి, మైనార్టీ సమస్యల పరిష్కారానికి జరిగిన ఆందోళనలో ముందు ఉండేవారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ నాయకులు అన్వర్ ఖాన్, అజీమ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - మంగళగిరి
మంగళగిరిలోని ఆరవపటాలము రోడ్డులో ఏపీఎస్పీ అధికారులు ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని గురువారం కమాండెంట్ కె.నగేష్‌బాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్లు హనుమంతు రవి, వెంకటేశ్వర్లు, బెటాలియన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

యార్డ్‌కు చేరిన కమిటీ ప్యానెల్

ప్రజాశక్తి - దుగ్గిరాల
స్థానిక వ్యవసాయ మార్కెటింగ్ యాడ్ పాలకవర్గ కమిటీ ఏర్పాటుకు గురువారం ప్రభుత్వం నుండి ప్యానల్ వచ్చినట్లు సెలక్షన్ గ్రేడ్ సెక్రటరీ ఎన్ శ్రీనివాసరావు తెలిపారు. ఉన్నం ఝాన్సీ చైర్మన్గా ఎస్ రవికిరణ్ వైస్ చైర్మన్ గా మొత్తం 15 మంది సభ్యులతో ప్యానల్ వచ్చినట్లు తెలిపారు. ఈ ప్యానెల్ ప్రభుత్వానికి పంపించిన తర్వాత జీవో జారీ చేస్తారని ఆయన తెలిపారు.

అన్ ఎయిడెడ్ పాఠశాలలో చేర్చడానికి ఆన్‌లైన్ దరఖాస్తులు

ప్రజాశక్తి - దుగ్గిరాల
విద్య హక్కు చట్టం 20 0 9 అనుసరించి సెక్షన్ 12(1) సి ప్రకారం అన్ని ప్రైవేటు పాఠశాలలో ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలకు ఒకటో తరగతి ఉచితంగా చదువు చెప్పవలసి ఉంటుంది. దీనికోసం 2025 -26 విద్యా సంవత్సరానికి గాను ఏప్రిల్ 28 తేదీ నుండి మే 15వ తేదీ వరకు ఆన్లైన్ దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా మండల విద్యాధికారి కె శ్రీనివాసరావు తెలిపారు. 25 శాతం పేద పిల్లలకు కేటాయిస్తారని దరఖాస్తు చేసుకున్న తర్వాత లాటరీ ద్వారా కేటాయిస్తారని ఆయన తెలిపారు.

బాబు జగజ్జీవన రామ్ చిత్రం పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-తెనాలిరూరల్
సిని దర్శకులు దిలీప్ రాజా దర్శకత్వంలో తెరకెక్కనున్న బాబు జగజ్జీవన్ రామ్ సినిమా పోస్టర్ ను స్థానిక సుల్తానాబాద్ బిజెఆర్ కమిటీ అధ్యక్షులు సురేష్ గురువారం ఆవిష్కరించారు. మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ చిత్రం నిర్మాణంలో ఉన్న నేపధ్యంలో సినిమాపోస్టర్ ను గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్నట్లు బిజెఆర్ కమిటీ అధ్యక్షులు మేకల సురేష్ చెప్పారు. ఈ సందర్భంగా సినిమా పోస్టర్ ను అవిష్కరించినట్లు ఆయన వెల్లడించారు. తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి రావి కష్టమోహన్(చిన్ని) కొబ్బరికాయ కొట్టి పోస్టర్ ఆవిష్కరణను ప్రారంభించారు. చిత్ర దర్శకుడు దిలీప్ రాజా మాట్లాడుతూ 2025 లో జగజీవన్ రామ్ సినిమాను విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. బిజెఆర్ కమిటి సభ్యులు బడుగు సురేష్, గాజులవట్టి రాజేష్, చిలక రత్నరాజు, జితేంద్ర, కోట లక్ష్మయ్య పాల్గొన్నారు.





142 రోజుకు చేరిన దీక్షలు

ప్రజాశక్తి - తాడేపల్లి
తమకు చట్ట ప్రకారం న్యాయంగా రావాల్సిన బకాయిల కోసం ఏసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు గురువారం నాటికి 142 రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో పై యెహోషువ, ఎన్ సుబ్బారావు, ఎం గురవయ్య, కె హగ్గయ్య, సిహెచ్ పిచ్చయ్య కూర్చున్నారు. దీక్షలను యూనియన్ నాయకులు కొరపాటి స్టీవెన్, ఎం ఆశీర్వాదం, కే ఆదినారాయణ ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు అడుగుతున్నది బిక్షగాదని, తమ రెక్కల కష్టార్జితం అని స్పష్టం చేశారు. ప్రభుత్వాలు మానవతా కోణంలో ఆలోచించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గతంలో ఇచ్చిన మాట నిలబెట్టుకుని మంత్రులు తమ చిత్త శుద్ధిని నిరూపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి నాగేశ్వరరావు, దుర్గ భవాని, ఎస్.కె ఇమాంబీ, వి లక్ష్మి, ఈ సారమ్మ, ఎం శివకుమారి, డి రమణ, డి నాగమల్లేశ్వరరావు, సువర్ణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

2 నుంచి కొలంకపురి నాటక పరిషత్ ఆహ్వానం నాటిక పోటీలు

ప్రజాశక్తి - తెనాలి
రూరల్ గ్రామం కొలకలూరుకు చెందిన కొలంకపురి నాటక కళాపరిషత్, శ్రీ సాయి ఆర్ట్స్ సంయుక్త ఆధ్వర్యంలో మే నెల రెండవ తేదీ నుంచి ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయి 11వ ఆహ్వాన నాటిక పోటీలు నిర్వహిస్తున్నట్లు గోపరాజు విజయ్ తెలిపారు. గ్రామంలోని చిన్న రథశాల వద్ద నిర్వహించే పోటీలు 4వ తేదీ వరకు జరుగుతాయని, పోటీలలో ప్రతిరోజు రాత్రి 7 గంటలకు ప్రదర్శన ప్రారంభమవుతుందని, రోజుకు మూడు నాటికల చొప్పున మొత్తం తొమ్మిది నాటిక ప్రదర్శనలుంటాయన్నారు. తొలి రోజు సభా కార్యక్రమంలో కరణం సురేష్ జ్ఞాపకార్థం 'సవ్యసాచి' పురస్కారాన్ని తాడేపల్లి కి చెందిన ప్రముఖ రంగస్థల నటులు గంగోత్రి సాయికి, సంగీత దర్శకులు 'తుమ్మల సాంబశివరావు' స్మారక సత్కారాన్ని రంగస్థల సంగీత దర్శకులు లీలా మోహనరావు అందుకోనున్నారని, 3న గోపరాజు హేమలత జీవిత సాఫల్య పురస్కారాన్ని ఒంగోలుకు చెందిన ప్రముఖ రంగస్థల నటి ఎం రత్న కుమారికి, 4న గోపరాజు బాల త్రిపుర సుందరమ్మ జీవిత సాఫల్య పురస్కారాన్ని ప్రముఖ నటి సురభి ప్రభావతికి అందించనున్నట్లు తెలిపారు. అలాగే ప్రముఖ రూపశిల్పి ఎం మదన్మోహనరావు స్మారకంగా రంగస్థలం రూపశిల్పి పచ్చల శేష గిరిని సత్కరించనున్నట్లు తెలిపారు. కళాకారులు, కళాభిమానులు పాల్గొని ప్రదర్శనను జయప్రదం చేయాల్సిందిగా కోరారు.

విద్యార్థి ఆత్మహత్య

ప్రజాశక్తి - ఫిరంగిపురం
10వ తరగతి ఉత్తీర్ణత కాలేదని పసల వినయకుమార్ అనే విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈనెల 23వ తేదీన పదవ తరగతి ఫలితాలు విడుదలయ్యాయి. వినయకుమార్ ఉత్తీర్ణత కాకపోవడంతో తీవ్ర మనస్తాపం చెంది తాత చిన్నాబత్తిని పామయ్య ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకున్నాడు. చుట్టుప్రక్కల వారు గమనించి హాస్పిటల్‌కు తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. దీంతో తల్లిదండ్రులు రోదనలు మిన్నంటాయి. తల్లిదండ్రులు కార్పెంటర్ వృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరికి పాప కూడా ఉంది.

క్షయ వ్యాధి రహిత సమాజమే లక్ష్యం

ప్రజాశక్తి - తెనాలి
స్థానిక నందులపేట అర్బన్ హెల్త్ సెంటర్ పరిధిలో టీబీకి మందులు వాడుతున్న క్షయ వ్యాధిగ్రస్తులతో నివసిస్తున్న కుటుంబ సభ్యులకు సై టి బి టెస్టులు నిర్వహించారు. జిల్లా ప్రభుత్వ వైద్యశాల టీబీ యూనిట్ సూపర్వైజర్ డాక్టర్ పల్లికొండ రవికుమార్ సారథ్యంలో వ్యాధి నిర్ధారణకు ఎయిమ్స్ నుంచి జూనియర్ రెసిడెంట్ డాక్టర్ ఉత్కర్ష తివారి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్ర క్షయ వ్యాధి నివారణ జాయింట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు సై టీబీ టెస్టులు నిర్వహిస్తున్నామని, తెనాలి పట్టణాన్ని క్షయరహిత పట్టణంగా ఉండేందుకు కృషి చేస్తున్నామన్నారు. 2025 నాటికి క్షయ వ్యాధి రహిత భారతదేశంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సైటిబి టెస్ట్ ఫలితాల ద్వారా క్షయ వ్యాధిగ్రస్తుల కుటుంబ సభ్యులలో టి బి రాకుండా ముందు జాగ్రత్తలు చేపడతామన్నారు. డాక్టర్ తివారి ఉత్కర్ష మాట్లాడుతూ క్షయ వ్యాధి నివారణకు ప్రతి పౌరుడు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో యు పి హెచ్ సి వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, క్షయ వ్యాధిగ్రస్తుల కుటుంబ సభ్యులు, ఎయిమ్స్ సిబ్బంది హేమంత్ కుమార్, టీబీ యూనిట్ హెల్త్ విజిటర్స్ దిలీప్ కుమార్, భార్గవి పాల్గొన్నారు.


వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేస్తున్న వైద్య బృందం

కళాకారులకు "దుర్గాప్రసాద్" దార్శనికుడు

ప్రజాశక్తి - తెనాలిరూరల్
ప్రజ్వలిత వ్యవస్థాపక అధ్యక్షులు నాగళ్ల వెంకట దుర్గాప్రసాద్ 60 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. గురువారం స్థానిక బుర్రిపాలెం రోడ్డులో నెలకొన్న దుర్గాప్రసాద్ విగ్రహంవద్ద, ఆయన అభిమానులు, పట్టణ రంగస్థల కళాకారుల బృందం ఘనంగా నివాళులర్పించారు. రెండు ఉభయ రాష్ట్రాల్లో మొట్టమొదట కళాకారులకు నూతన భవనం నిర్మించి వారి సంక్షేమానికి కృషిచేసిన మహనీయుడు దుర్గాప్రసాద్ అని పట్టణ రంగస్థల కళాకారుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గరికపాటి సుబ్బారావు కొనియాడారు. కళారంగానికి ఆయన చేసిన సేవలను మాజీ సర్పంచ్ గంపల నాగేశ్వరరావు, నటులు బెల్లంకొండ వెంకట్, యం రామలింగేశ్వరరావు నెమరవేశారు. అనంతరం స్టేషన్ రోడ్డులోని శివలింగేశ్వర శ్రీశైల భక్త సేవాసమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో అనాధలకు అన్నవితరణ చేశారు. కార్యక్రమంలో అలపర్తి వెంకటేశ్వరరావు కొండముది రమేష్ బాబు, ఆర్ & బి రాజు కనపర్తి మధుకర్ కన్నెగంటి మధు పాతూరి సుబ్రహ్మణ్యం చిట్టూరి సీతారామయ్య దేవిశెట్టి కష్టారావు కాలేషావలి తదితరులు పాల్గొన్నారు.


దుర్గాప్రసాద్ విగ్రహంవద్ద నివాలిలర్పిస్తున్న వారి అభిమానులు, పట్టణ రంగస్థల కళాకారుల బృందం


అభివృద్ధికి గ్రామాలే పట్టుకొమ్మలు



ప్రజాశక్తి - దుగ్గిరాల
గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని సర్పంచ్ బాణావత్ ఖుషి భాయ్ అన్నారు . స్థానిక సచివాలయంలో గురువారం పంచాయతీరాజ్ దినోత్సవం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ అభివృద్ధికి గ్రామాలు పట్టుకొమ్మలని వర్ణించారు. పంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులందరికీ బట్టలు సబ్బులు నూనెలు తదితర వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బాణావత్ వెంకటేశ్వర నాయక్ వల్లూరు నరసింహారావు పర్వతనేని హర్ష సెక్రెటరీ కె వివేకానంద తదితరులు పాల్గొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ఇదే కార్యక్రమంలో ఎంపీడీవో ఏ శ్రీనివాసరావు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ వి చంద్రమోహన్ ఈవోపీఆర్డి జవహర్లాల్ నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

శతాధిక వృద్ధురాలికి చిరు సత్కారం

ప్రజాశక్తి-తెనాలిరూరల్
భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వారోత్సవాలలో భాగంగా బిజెపి, ఎన్డిఏ కూటమి ప్రభుత్వం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అంబేద్కర్ సేవలను గుర్తించి వారి స్మృతి చిహ్నాలను, వారసత్వ సంరక్షణ కార్యక్రమాలను దేశ ప్రధాని నరేంద్రమోది సారధ్యంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రజాసేవలో పునీతులైన దళితులను, దళిత మేధావులను, అంబేద్కర్ తో ప్రత్యక్షంగా సాహిత్యం కలిగిన పెద్దలను సన్మానించారు. ఈ సందర్భంగా తెనాలి రూరల్ మండలం తేలప్రోలు గ్రామంలో గురువారం 105 ఏళ్ల శతాధిక వఽద్ధురాలు వేజెండ్ల విశ్రాంతమ్మ ను సన్మానించారు. అనంతరం తేలప్రోలు గ్రామ మాజీ సర్పంచి రోశయ్య, అంగలకుదురు గ్రామ మాజీ సర్పంచ్ నలుకుర్తి విజయ, కొలకలూరు గ్రామ సర్పంచి డాక్టర్ చొప్పార ప్రీతి, సంగంజాగర్లమూడి గ్రామ మాజీ సర్పంచ్ క్రీస్తు మణిమ్మ మాతంగి లను సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు యడ్లపాటి స్వరూపారాణి తెనాలి బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కఠారి వాసుదేవ నాయుడు, తెనాలి రూరల్ మండల్ ప్రెసిడెంట్ కడియాల నందకిషోర్, రూరల్ బిసి మోర్చ అధ్యక్షులు మనుబోతుల వీరయ్య, సీనియర్ నాయకులు మందా జనార్ధన్ పాల్గొన్నారు.


105 ఏళ్ల విశ్రాంతమ్మ ను సత్కరిస్తున్న బిజెపి సీనియర్ మహిళ నేత స్వరూపారాణి

మెస్ బకాయిలు చెల్లిస్తేనే పరీక్షలకు అనుమతి

ఆచార్య నాగార్జునా యూనివర్సిటీ అధికారుల చర్యతో విద్యార్థుల్లో ఆందోళన

130 మంది పీజీ విద్యార్థులకు నోటీసులు

ప్రజాశక్తి - ఏఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం లోని బాలుర వసతి గృహాల్లో విద్యార్థులు చెల్లించాల్సిన మెస్ బకాయిలను చెల్లిస్తేనే పరీక్షలకు అనుమతి లభిస్తుందని వర్సిటీ అధికారులు తేల్చి చెప్పారు. ఈ మేరకు ఆర్ట్స్ కళాశాలకు సంబంధించి రెండో ఏడాది చదువుతున్న సుమారు 130 మంది పీజీ విద్యార్థుల వివరాలతో కూడిన నోటీసును ఆయా వసతి గృహాలకు అందజేశారు. వసతి గృహాల వార్డెన్‌లు విద్యార్థుల నుంచి మెస్ బకాయిలు వసూలు చేసేలా చర్యలు తీసుకోవాలని వర్సిటీ ఆదేశించినట్లు తెలుస్తోంది. కాగా ఈనెల 29 నుంచి ప్రారంభం కానున్న పీజీ పరీక్షలకు సంబంధించి హాల్ టికెట్లు ఇవ్వాలంటే బకాయిలు ఉన్న విద్యార్థులు తప్పనిసరిగా బకాయిలు పూర్తిస్థాయిలో చెల్లిస్తేనే వారికి అనుమతి ఇవ్వనున్నట్లు సమాచారం. అలాగే సుమారు రూ .13 లక్షల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని ఆయా విభాగాల్లో పరిశోధన చేస్తున్న పరిశోధకులకు సైతం నోటీసులు పంపినట్లు తెలిసింది.

మలినేని అధ్యాపకుడికి డాక్టరేట్



ప్రజాశక్తి-గుంటూరు

మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కాలేజిలో డేటాసైన్స్ విభాగాధిపతి ఎన్.హరికృష్ణ ఆచార్య నాగార్జునా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ అందుకున్నారు. హరికృష్ణ 'ఎ నావెల్ అల్గారిథమ్ ఫర్ ఎన్‌హ్యాన్స్‌డ్ సెక్యూరిటీ ఇన్ సీక్రెట్ కీ జనరేషన్ త్రూ ది కాంప్రహెన్సివ్ బి84 క్వాంటమ్ క్రిప్టోగ్రఫీ ప్రోటోకాల్' అనే అంశంపై పరిశోధన చేశారు. రామినేని శివరామ్‌ప్రసాద్ గైడ్‌గా వ్యవహరించారు. వర్సిటీ వీసీ కె.గంగాధర్, ఇతర ప్యానల్ సభ్యుల చేతులమీదుగా హరికృష్ణ పిహెచ్‌డి పట్టా అందుకున్నారు. ఈ సందర్భంగా మలినేని విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ ఎం.పెరుమాళ్లు, ప్రిన్సిపాల్ డాక్టర్ జె.అప్పారావు, డీన్ డాక్టర్ పి.రమేష్‌బాబు హరికృష్ణకు అభినందనలు తెలిపారు.

నూతన ఆవిష్కరణలకు రక్షణలో ఐపిఆర్ కీలకపాత్ర



మాట్లాడుతున్న సుధీర్

ప్రజాశక్తి-గుంటూరు

దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి కారణం అయ్యే నూతన ఆవిష్కరణలకు రక్షణ కల్పించటంలో ఇంటలెక్చువల్స్ ప్రాపర్టీ రైట్స్ కీలకపాత్ర పోషిస్తుందని ప్రముఖ పేటెంట్ అటార్నీ ఎం.సుధీర్ అన్నారు. ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజిలో కళాశాల ఎన్‌టిపి ఫౌండేషన్, కళాశాల ఐఐసి-ఐపిఆర్ సెల్ భాగస్వామ్యంతో 'నావిగేషన్ ది స్టార్టప్ అండ్ ఐపిఆర్ ఎకోసిస్టం' అనే అంశంపై వర్క్‌షాప్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సుధీర్ మాట్లాడుతూ స్టార్టప్ దశ నుండి పెట్టుబడుల సమీకరణ వరకూ తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ సందర్భంగా మేధస్సు హక్కుల ప్రాముఖ్యతను తెలుపుతూ, పేటెంట్, ట్రేడ్‌మార్క్, కాపీరైట్, డిజైన్‌లు నమోదు చేసుకోవటం ద్వారా వ్యాపారాల్లో పోటీదారుల నుండి రక్షణ పొందవచ్చన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యక్షులు రాయపాటి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ కె.మద్దినేని, సెక్రెటరీ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పీజీ పరీక్షలపై గందరగోళం వద్దు

ప్రజాశక్తి - ఏఎన్‌యు : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పరిధిలో ఈనెల 29వ తేదీ నుంచి ప్రారంభం కానున్న పీజీ పరీక్షలకు సంబంధించి ఎటువంటి గందరగోళం అవసరం లేదని పరీక్షల నియంత్రణ అధికారి ఆలపాటి శివప్రసాదరావు తెలిపారు. ఈ మేరకు ఆయన యూనివర్సిటీ పరిధిలో ఉన్న అన్ని పీజీ కళాశాలలకు ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేశారు. నాలుగో సెమిస్టర్ పరీక్షలు ఈనెల 29 నుంచి ప్రారంభమవుతాయని స్పష్టం చేశారు. కొంతమంది, కొన్ని కళాశాల యాజమాన్యాలతో కలిసి తన సంతకాన్ని ఫోర్జరీ చేశారని తద్వారా పరీక్షలు జూన్ 10 నుంచి ప్రారంభమవుతాయంటూ వాట్సాప్ గ్రూపులో సమాచారం షేర్ చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. అటువంటి ఫేక్ న్యూస్‌ను ఎవరు నమ్మవద్దని విద్యార్థులు 29 నుంచి పరీక్షలకు సిద్ధమవ్వాలని ఆయన సూచించారు.

జిల్లా ప్రధాన న్యాయమూర్తికి నగర కమిషనర్ శుభాకాంక్షలు



ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా భాధ్యతలు చేపట్టిన బి.సాయికళ్యాణ్ చక్రవర్తిని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు గురువారం జిల్లా కోర్టులోని న్యాయమూర్తి చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించి, శు భాకాంక్షలు తెలిపారు.

:జిల్లా ప్రధాన న్యాయమూర్తిని అభినందిస్తున్న కమిషనర్

పోలిశెట్టి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ముందస్తు పన్ను చెల్లింపు



చెక్కులను కమిషనర్‌కు అందచేస్తున్న కంపెనీ మేనేజర్

ప్రజాశక్తి-గుంటూరు

ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2025-26) సంబంధించిన ఆస్తి పన్నును ముందస్తుగా ఏప్రిల్ నెలాఖరులోపు ఏక మొత్తంగా చెల్లించే వారికి మొత్తం పన్నుపై 5 శాతం రాయితీ లభిస్తుందని నగర కమిషనర్ తెలిపారు.పోలిశెట్టి సోమసుందరం గ్రూప్ ఆఫ్ కంపెనీస్ రూ.91.50 లక్షల పన్ను చెల్లించి, రాయితీని సద్వినియోగం చేసుకుందన్నారు. గురువారం కమిషనర్ క్యాంప్ కార్యాలయంలో పోలిశెట్టి సోమసుందరం గ్రూప్ ఆఫ్ కంపెనీస్ హెచ్‌ఆర్ మేనేజర్ రాఘవేంద్రరావు పన్ను చెల్లిస్తూ కమిషనర్‌కు చెక్కులను అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అందరూ ఈనెల 30వ తేదీలోగా పన్నులు చెల్లించి రాయితీని వినియోగించుకోవాలని కోరారు.

ప్రణాళికాబద్ధంగా చదివితే టీచర్ పోస్టు గ్యారెంటీ

మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు



సైకాలజీ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ 2025 ద్వారా ప్రకటించిన 16,347 ప్రభుత్వ ఉపాధ్యాయుల భర్తీలో అభ్యర్థులు చక్కటి ప్రణాళికతో చదవడం ద్వారా పరీక్షలో ఉత్తీర్ణులై ప్రభుత్వ ఉద్యోగం సాధించవచ్చునని మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. స్థానిక బ్రాడీపేటలోని కాంపిటీషన్ సక్సెస్ కాలేజ్‌లో డీఎస్సీ అభ్యర్థులకు గురువారం ఉచిత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడ్యుకేషనల్ సైకాలజీ పుస్తకాలను ఆవిష్కరించి విద్యార్థులకు అందించారు. అనంతరం లక్ష్మణరావు మాట్లాడుతూ 80 మార్కులకు జరిగే పరీక్షలో సైకాలజీ, జీకే, కరెంట్ అఫైర్స్, కంటెంట్ మెథడాలజీ, తదితర అంశాలపై ప్రశ్నలు ఉంటాయని చెప్పారు. సిలబస్‌ను పూర్తిగా అధ్యయనం చేసుకొని పాతప్రశ్నా పత్రాలను క్షుణ్ణంగా అధ్యయనం చేయాలన్నారు. పాయింట్స్ వారీగా నోట్స్ సిద్ధం చేసుకొని మెథడాలజీ కోసం తెలుగు అకాడమీ పుస్తకాలను చదవాలని కోరారు. సభకు అధ్యక్షత వహించిన కాంపిటీషన్ సక్సెస్ కళాశాల డైరెక్టర్ టి.ఎస్ రామన్ మాట్లాడుతూ నాలుగున్నర దశాబ్దాలుగా కళాశాల డీఎస్సీ పరీక్షల ద్వారా వందలాదిమందిని ఉద్యోగార్థులను చేసిందని చెప్పారు. ప్రతి సబ్జెక్టుకు నిష్ణాతులైన సీనియర్ అధ్యాపకులచే చక్కటి ప్రణాళికతో సిలబస్ను అందిస్తున్నామని శిక్షణ పొందే ప్రతి ఒక్కరూ ఉద్యోగ అర్హత పొందాలని ఆశిస్తున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు కోటేశ్వరరావు, నవీన్ కుమార్, వెంకట్, కుసుమ కుమార్, ఫణి కుమార్, బాలకృష్ణ, శ్రీనివాస్, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ అభినందనీయం

భాష్యం విదాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణ




శిక్షణా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న భాష్యం రామకృష్ణ, డాక్టర్ శేషయ్య

ప్రజాశక్తి-గుంటూరు

పేద విద్యార్థులకు అందుబాటులో కంప్యూటర్ శిక్షణ తరగతులు నిర్వహించటం అభినందనీయమని భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ ప్రశంసించారు. గురువారం గుజ్జనగుండ్ల వాకింగ్ ట్రాక్ వద్ద గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో జరుగుతున్న కంప్యూటర్ శిక్షణా కేంద్రాన్ని భాష్యం రామకృష్ణ, ప్రముఖ వైద్యులు డాక్టర్ నిమ్మల శేషయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా భాష్యం రామకృష్ణ మాట్లాడుతూ మంచి ఉద్దేశంతో, అతి తక్కువ ఫీజుతో జాషువా విజ్ఞాన కేంద్రం కంప్యూటర్ శిక్షణ అందించటం అభినందనీయం అన్నారు. విద్యార్థులు ఈ శిక్షణను వినియోగించుకొని సాంకేతిక పరిజ్ఞానం పెంచుకోవాలని అన్నారు. ఈ వేసవిలో సమయం వృధా చేయకుండా ఇటువంటి శిక్షణలు వినియోగించుకోవాలని సూచించారు. విజ్ఞాన కేంద్రానికి అన్ని రకాలుగా సహకారం అందిస్తానని చెప్పారు. డాక్టర్ శేషయ్య మాట్లాడుతూ అణగారిన వర్గాల సమస్యలపై తన సాహిత్యం ద్వారా పోరాడిన గుర్రం జాషువా పేరుతో విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేసి, కంప్యూటర్ శిక్షణ ఇవ్వటం అభినందనీయం అన్నారు. ఈ సంకల్పానికి తన వంతు సహకారం ఉంటుందని అన్నారు. ఆధునిక సాంకేతిక యుగంలో ప్రతి ఒక్కరు కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండాలన్నారు. జాషువా విజ్ఞాన కేంద్రం నిర్వాహకులు కె.నళినీకాంత్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ అందించాలనే లక్ష్యంతో కంప్యూటర్ ల్యాబ్‌కు సహకారం అందించిన నాగెళ్ళ శివప్రసాద్‌కు ధన్యవాదాలు తెలిపారు. 365 రోజులు ఈశిక్షణా కేంద్రం కొనసాగుతుందని, ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. ఇతర వివరాలకు 9951585679 నంబర్ లో సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో కంప్యూటర్ నిపుణులు అంకమ్మరావు, కృష్ణ ప్రసాద్, శిక్షణా కేంద్రం బాధ్యులు పి.సాంబశివరావు, స్థానిక నాయకులు బి. ముత్యాలరావు, షేక్.ఖాశింవలి, షేక్ బాషా తదితరులు పాల్గొన్నారు.

18 నెలల్లో సర్వీసు బ్లాక్ నిర్మాణం

రూ.10 కోట్ల ఒప్పందాలపై ఎంఒయు పత్రాలు



ఎంఒయు పత్రాలు మార్చుకుంటున్న డాక్టర్ రమణా యశస్వి, యోగిష్ చంద్ర

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో రూ.10 కోట్లతో తలపెట్టిన సర్వీసు బ్లాక్ నిర్మాణంపై ఆస్పత్రి అధికారులు, దాత తులసీ రామచంద్రప్రభు కుమార్దు, మేనేజింగ్ డైరక్టర్ యోగేష్ చంద్ర మధ్య గురువారం ఎంఒయు పత్రాల మార్పిడి జరిగింది. రోగుల సహాయార్థం పలు సేవలను ఒకే భవన సమదాయంను అందుబాటులో ఉండేలా సర్వీసు బ్లాక్ నిర్మాణం కోసం రూ.10 కోట్లతో పనులు చేపట్టేందుకు తులసీ ప్రభు ముందుకు రాగా ఇందుకు ప్రభుత్వం కూడా ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకు సంబంధించి అన్ని అనుమతులు పూర్తి చేసుకొని గురువారం డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ డి ఎస్ వి ఎల్ నరసింహం, ఆస్పత్రి సూపరింటెండెంట్ ఎస్ ఎస్ వి రమణ సమక్షంలో యోగేష్ చంద్రలు కలిసి ఎంఒయు పత్రాలను రాష్ట్ర డైరక్టర్ కార్యాలయంలో మార్చుకున్నారు. సర్వీస్ బ్లాకు సంబంధించిన నిర్మాణ పనులు త్వరలో చేపడతామని యోగేష్ చంద్ర తెలిపారు. 18 నెలల్లో పనులు పూర్తి చేస్తామన్నారు. ఈ సందర్భంగా యోగష్ చంద్రను ఎస్ ఎస్.వి.రమణ ఘనంగా సన్మానించారు. హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ ప్రవీణ్ కుమార్, కేంద్ర మంత్రి పెమ్మసాని కార్యాలయం ప్రతినిధి వివేక్ పాల్గొన్నారు.

27న విజయవాడలో గ్రంథాలయ పునర్వికాస సదస్సు

ప్రజాశక్తి తెనాలి : ఈనెల 27న విజయవాడ గవర్నర్ పేట ఎంబి విజ్ఞాన కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పునర్వికాస ఉద్యమ వేదిక ఆధ్వర్యంలో జరిగే గ్రంథాలయ పునర్వికాస సదస్సును జయప్రదం చేయాలని కన్వీనర్ వల్లూరి శివప్రసాద్ కోరారు. స్థానిక గాంధీనగర్ సిపిఐ కార్యాలయంలో గురువారం పునర్వికాస సదస్సు గోడపత్రికను శివప్రసాద్, అరసం జాతీయ కార్యదర్శి, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత పెనుగొండ లక్ష్మీనారాయణ ఆవిష్కరించారు. చెరుకుమల్లి సింగారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శివప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో శిథిలావస్థలో ఉన్న గ్రంథాలయాలను ప్రభుత్వం బలోపేతం చేసే దిశగా ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. పెనుగొండ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సదస్సులో మేధావులు, సాహితీవేత్తలు, ప్రజా ఉద్యమ నాయకులు పాల్గొంటారని, సదస్సుకు రాష్ట్ర నలుమూలల నుంచి తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జన సాహితీ సంపాదకులు కొత్తపల్లి రవిబాబు, గరికపాటి సుబ్బారావు, ప్రముఖ బాలసాహితీ వేత్త షేక్ అబ్దుల్ హకీం జాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయ పునర్వికాస ఉద్యమ వేదిక తెనాలి డివిజన్ కన్వీనర్లుగా షేక్ అబ్దుల్ హకీమ్ జానీ, గరికపాటి సుబ్బారావు, డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, సభ్యులుగా సిహెచ్ సింగారావు, చందు సూర్య, కనపర్తి బెన్హర్, పి వెంకటేశ్వరరావు, బెల్లంకొండ వెంకట్, వి శ్రీరామమూర్తి, ఎ వెంకటేశ్వరరావును ప్రకటించారు.



పోస్టర్ ఆవిష్కరణలో శివప్రసాద్, పెనుగొండ లక్ష్మీనారాయణ తదితరులు